

మహిళలకు కుట్టుమిషన్ల పంపిణీ

నవతెలంగాణ- జడ్చర్ల టౌన్

ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి జన్మదినం సందర్భంగా కుట్టుమిషన్ల పంపిణీ చేశారు. జడ్చర్ల పట్టణంలో పిలిస్తే పలికే 24వ వార్డ్ కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్ రెడ్డి, వార్డు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, సహాయం కోరి వచ్చిన వారందరికీ సహాయం చేస్తూ ఉంటాడు, స్థానిక ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి జన్మదిన సందర్భంగా మన సేవా సమితి, ఆధ్వర్యంలో మహిళలకు కుట్టుమిషన్లను అందజేశారు ఇటీవల మన సేవా సమితి ఆధ్వర్యంలో మహిళలకు ఉచితంగా కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు కుట్టుమిషన్ సద్వినియోగం చేసుకోవాలని ప్రశాంత్ రెడ్డి కోరారు, కుట్టుమిషన్ల శిక్షణ పేద మహిళలకు ఎంతగానో ఉపయోగపడుతుందని శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రశాంత్ రెడ్డి కోరారు,ఈ కార్యక్రమంలో మన సేవా సమితి అధ్యక్షులు వి.వేణుగోపాలాచారి, ప్రధాన కార్యదర్శి రాఘవేందర్, కోశాధికారి రఘుమారెడ్డి, సభ్యులు మహేష్, శ్రీశైలం, పావణి, సభిత,రాధా, కుష్మ, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1
శుక్రవారం 3 ఫిబ్రవరి 2023

నేడు ధర్నాను జయప్రదం చేయండి

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

జిల్లాలో అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేయాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి చంద్రకాంత్ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కడియాల మోహన్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి లక్ష్మయ్య సంయుక్త ప్రకటనలో తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాను జయప్రదం చేయాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన హామీ మేరకు పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని 120 గజాల స్థలానికి కేటాయించాలని మండల కేంద్రాల్లో కూడా డబుల్ బెడ్ రూమ్ ఇండ నిర్మించాలని వారు కోరారు. ధర్నాకు జిల్లాలోని కార్మికులు, రైతులు, కూలీలు హజరు కావాలని కోరారు.

పోడు రైతుల 'గోడు'

- రైతులను వేధిస్తున్న అటవీ అధికారులు
- 50 ఏండ్ల నుంచి సాగుభూములకు పట్టాలు కరువు
- ప్రభుత్వ సబ్సిడీలు రాని వైనం
- పట్టించుకొని పాలకులు

నవతెలంగాణ-
మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

తెలంగాణలో కొంత కాలంగా పోడు సమస్య తీవ్రమవుతూ వస్తోంది. నాగర్ కర్నూల్ జిల్లా నల్లమల అటవీ ప్రాంతంలో పోడు భూములు అత్యధికంగా ఉన్నాయి. నారం పేట జిల్లా నుండి మొదలుపెడితే.. చివరన ఉన్న నల్లమల్ల దాకా నల్లమల దాకా పోడు భూముల సమస్య ఉంది. వాస్తవంగా పోడు భూమలకు ఒక పరిష్కారం చూపాలన్న చిత్తశుద్ధి పాలకులకు లేదు. నిజమైన లబ్ధిదారులకు పట్టాలు ఇవ్వడానికి కొంతమంది భూస్వాములు సైతం వ్యతిరేకిస్తున్నారు. పోడు భూముల విషయంలో సీపీఐ(ఎం) రైతు సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమాలు నడుస్తున్నాయని తెలిపారు. నిత్యం అటు ఫారెస్ట్ అధికారులు ఇటు రైతుల మధ్య గొడవలు జరుగుతున్నాయి. రెవెన్యూ అధికారులు పట్టాలు ఇచ్చిన ఫారెస్ట్ వారు కాదంటున్నారు. అనేక ఉద్యమాల వల్ల మూడు భూముల సమస్యకు పరిష్కారం చెప్పాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన పనులు మాత్రం ముందుకు సాగడం లేదు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో పోడు ఉద్యమం రాజకీయాలను ప్రభావితం చేస్తా ఉంది. వచ్చే ఎన్నికల్లో పోడు భూముల సమస్య ప్రధాన ఏజెండా గా మారనుంది.

అనేక ఉద్యమాల ఫలితంగా ఎట్టకేలకు సీఎం కేసీఆరే రంగంలోకి దిగి.. దీనిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అందుకోసం.. అర్హులైన, పోడు భూములు సాగు చేసే ఆదివాసీ, గిరిజనులకు వాళ్ల సాగు చేసుకుంటున్న భూమిపై హక్కులు కల్పిస్తామని ప్రకటించారు. సీఎం



(ఫైల్ ఫోటో)

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో మూడు రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. పోడు భూములకు పట్టాలు ఇవ్వడం లేదు. చీటికిమాటికి వచ్చి అటవీ భూములను ఖాళీ చేయాలని హుకుం జారీ చేస్తున్నారు. హక్కు పత్రాలు లేకపోవడంతో ప్రభుత్వంలో నుండి వచ్చే సబ్సిడీలు రాయితీలు ఏమి రావడం లేదు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మూడు రైతులకు హక్కు పత్రాలు ఇవ్వాలని కోరుతున్నారు.

ఆదేశాలతో.. గతేడాది నవంబర్‌లో అధికారులు అర్హులైన వారి జాబితా కోసం చర్యలు చేపట్టారు. డిసెంబర్‌లోనే పట్టాలివ్వాలని.. అఫీసర్లు పని మొదలుపెట్టాలేని ఆదేశాలు జారీ చేశారు. దీంతో.. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 1,50,000 మందికి పైగా పోడు భూముల పట్టాల కోసం దరఖాస్తు చేసుకున్నారు. వీరంతా.. దాదాపు 2 లక్షల 50 వేల ఎకరాల పోడు భూములు సాగు చేసుకుంటున్నట్లు తెలిసింది. వాటికి.. హక్కు పత్రాలు కల్పించాలని లబ్ధిదారులు కోరుతున్నారు. కేంద్ర అటవీ చట్టం-2006 ప్రకారం.. స్థానికంగా ఉంటూ నిజంగానే భూమిని సాగు చేసుకున్నట్లయితేనే.. హక్కు పత్రాలు లభిస్తాయి. గతంలో అటవీ చట్టం ప్రకారం.. మహబూబ్‌నగర్ జిల్లాల్లో 93 వేల 494 మందికి 3 లక్షల ఎకరాల పోడు భూములకు హక్కు పత్రాలు ఇచ్చారు. అయితే.. అప్పట్లో.. 93 వేల 494 మందికి మాత్రమే హక్కు పత్రాలు లభించాయి. మిగతావారి దరఖాస్తులు.. పెండింగ్‌లోనే ఉండి పోయాయ్. కానీ.. ఇప్పుడు పోడు భూములపై హక్కుల కోసం దరఖాస్తు చేసుకున్న వారి సంఖ్య ఊహించని స్థాయిలో పెరిగిపోయింది. లక్ష 14 వేల మంది అడవి బిడ్డలు.. భూ హక్కుల కోసం అప్లికేషన్ పెట్టుకున్నారు. వీళ్లందరిలో.. చాలా మంది అనర్హులు ఉన్నారని.. అటవీశాఖ చెబుతోంది. దీంతో.. అర్హుల జాబితా రూపొంది ంచేందుకు.. ప్రభుత్వమే సిబ్బంది చెత్త సర్వే చేయించారని పను పార్టీలు రైతు సంఘాలు కోరుతున్నాయి.

పోడు ఉద్యమం ఉధృతం

నాగర్ కర్నూల్ జిల్లాలో కోడి ఉద్యమం ఉధృతంగా కొనసాగుతుంది. ఫారెస్ట్ అధికారుల ఆగడాలను ఎండగడుతున్నారు. ముఖ్యంగా అటవీ ప్రాంతంలో భూములను సాగు చేసుకుంటున్నా రైతులపై ఫారెస్ట్ అధికారులు చిత్రహింతలకు గురి చేస్తున్నారు. రెవెన్యూ అధికారులు పట్టా పత్రాలు ఇచ్చినప్పటికీ అటవీ అధికారులు నిరాకరిస్తున్నారు. ఒక వైపు ఫారెస్ట్ అధికారులు మరోవైపు దళారులు రైతులను ముక్కు తిప్పలు పెడుతున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పోడు రైతుల గోడు ఆలకించి పట్టాలు ఇవ్వాలని పలు పార్టీలు ప్రజా సంఘాలు కోరుతున్నాయి.

హక్కు పత్రాలు ఇచ్చి రైతులను ఆదుకోవాలి

పాలమూరు జిల్లాలో అత్యధికలు పోడు భూములను సాగు చేసుకుంటున్న రైతులే ఉన్నారు. వీరు అక్కుపత్రాలు లేకపోవడంతో ప్రభుత్వ రాయితీలు వీరికి వర్తించడం లేదు. పరిహారం రావడం లేదు. కల్పించడం ఉన్న సదుపాయం కల్పించడం లేదు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పండించకపోతే రాష్ట్రవ్యాప్తంగా బలమైన ఉద్యమాన్ని చేపడుతామని ప్రజా సంఘాల నాయకులు తెలిపారు.

ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించండి



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

జిల్లాలో పేదలకు అందుబాటులో ఉంటూ నిత్యం ఆరోగ్య సేవలు చేస్తున్న ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు చంద్రకాంత్ కోరారు. బుధవారం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లాలోని 16 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ముందు ధర్నాలు చేశారు. పాత హాస్పిటల్ ముందు జరిగిన ధర్నాలో వారు మాట్లాడుతూ ప్రభుత్వం పేదలకు ఆరోగ్యం చేర్చే విషయంలో ఇచ్చిన ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ఆశాక వర్కర్లు శ్రమించి పనిచేస్తున్నారని తెలిపారు. వారి హక్కులు, సమస్యలు, కోరికలు కోరికలు తీర్చడంలో ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఆశా వర్కర్లకు ప్రతి నెల 25 వేల ఫిక్స్ వేతనం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈఎస్ఐ పీఎఫ్ ఉద్యోగ భద్రత వెంటనే కల్పించాలని కోరారు. 2023 జనవరి 18 నుంచి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమానికి అదనపు వేతనం ఇవ్వాలని కోరారు. ఆశా వర్కర్లకు సంబంధించిన 16 డిమాండ్లను తక్షణమే పరిష్కరించని యెడల ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చ రించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రాజేశ్వరి రమాదేవి, ఉమా పాల్గొన్నారు.

రైతు భిన్న మొక్కను విచ్చేసిన పాలకులు



నవ తెలంగాణ మహబూబ్ నగర్

దేశానికి రైతే వెన్నెముక అన్న పాలకులు ఆ వెన్న మొక్కను విడిచి వేశారన ప్రజా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మురళీధర్ గుప్తా అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని టీటీడీ కల్యాణ మండపం ముందు ధర్నా చౌక్ లో నిరసన దీక్ష చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ముళ్లే నక్కపై తాటికాయ పడ్డ సామెత మాధురిగా చిన్న సన్నకారు రైతుల పరిస్థితి ఆ గోమే గోచరంగా ఉందని వారు ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం పేరు చెప్పుకుంటున్న ఆచరణలో మాత్రం ఈ రైతుల కష్టాలు తీర్చలేదని వారు ఆరోపించారు. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర రాక అప్పుల పాలు అవుతున్నారని వారు ఆరోపించారు. రైతుబంధు పథకం బడ రైతులకు ఉపయోగం పేద రైతులకు శాపంగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఈ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం ప్రత్యేక ప్రాణాలిక రూపొందించి ఆదుకోవాల్సిన బాధ్యత ఉందని గుర్తు చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో సుదర్శన్, మహేందర్ లింగ నాయక్ పాల్గొన్నారు.

విద్యారంగంపై కేంద్ర ప్రభుత్వం చిన్న చూపు: ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి



విద్యారంగంపై కేంద్ర బడ్జెట్‌తో చిన్న చూపు చూస్తోందని ఎస్ఎఫ్ఐ మహబుబ్‌నగర్ జిల్లా అధ్యక్షులు భరత్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుదూ కేంద్ర ప్రభుత్వం. దేశ విద్యార్థులకు స్పష్టమైన బడ్జెట్ కేటాయించడంలో ప్రతిసారి కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరి వ్యవహరిస్తుందన్నారు. భావి భారత పౌరులుగా ఈ దేశ విద్యార్థులను తీర్చిదిద్దడానికి పునాదులు వేస్తుందనుకుంటే విద్యకు దూరం చేసే విధంగా ప్రభుత్వం ఆలోచన చేస్తుందన్నారు. మొత్తం బడ్జెట్ 45,03,1097 కోట్లలో కేవలం విద్యారంగానికి 1,12,899 కోట్లు అంటే 2,50శాతం మాత్రమే కేటా యించడం దురదృష్టకరం. ఇందులో తెలంగాణ రాష్ట్రంలో స్కాలర్‌షిప్ బకా యిలు 2020 21 గాను 3350 కోట్ల రూపాయలు పెండింగ్ ఉన్నా యన్నారు. బడ్జెట్‌లో 160 కోట్ల నుంచి 10 కోట్లు కుదించిందన్నారు. ఈ విద్యారంగ బడ్జెట్ మొత్తంగా పరిశీలించినప్పుడు పాఠశాల విద్యకు 68,805 కోట్లు ఉన్నత విద్యకు 44,094 కోట్లు మాత్రమే కేటాయించిందన్నారు.

101 యూనిట్ల విద్యుత్తు అమలులో జాప్యాన్ని పరిష్కరించండి: సీపీఐ(ఎం)

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



రాష్ట్ర ప్రభుత్వం దళితవాడలకు 101 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు అమలు చేయడంలో అధికారులు చేస్తున్న జాబియాని తక్షణమే పరిష్కరించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు కే గోపాల్ డిమాండ్ చేశారు. గురువారం జిల్లా విద్యుత్ శాఖ కార్యాలయంలో డిఇతో చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జీవో ప్రకారం గృహాలకు 101 యూనిట్లు విద్యుత్తు వాడిన వారికి ఉచితంగానే ఇవ్వాలని ఉందని తెలిపారు. కానీ జిల్లాలో విద్యుత్ శాఖ అధికారులు ఈ జీవోను అమలు చేయడం లేదని దళిత కుటుంబాలపై బలవంతంగా బిల్లులు వసూలు చేస్తూ ఉన్నారని వారు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు .జనవరి నెలలోనే జిల్లాలో కొన్ని దళిత కుటుంబాలు రెండువేల రూపాయల నుండి 6000 పైచిలుకు పెనాల్టీ రూపంలో వసూలు చేశారని వారు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఇదే విషయంపై జిల్లా కలెక్టర్ దృష్టికి డిసెంబర్ 30వ తేదీ ప్రజావాణిలో ఫిర్యాదు చేయగా తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటానని చెప్పిన విషయం అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అనేకసార్లు ఈ అంశంపై అధికారులతో చర్చించిన దళితులకు న్యాయం జరగడం లేదన్నది వారి ఆవేదనగా వెలుబుచ్చారు. ఇప్పటికైనా దళితులకు న్యాయం చేసే విధంగా కిందిస్థాయి అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని వారు తెలిపారు. డిఈ సానుకూలంగా స్పందిస్తూ తక్షణమే పరిష్కారం చేసే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో రాములు బుచ్చన్న పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్ పత్రులు దగ్ధం.

మహబూబ్ నగర్ : కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్ విద్యా వైద్య రంగాలతో పాటు తెలంగాణకు తీవ్రంగా అన్యాయం చేసిందని ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ నాయకులు ఆరోపించారు. గురువారం తెలంగాణ చౌరస్తాలో బడ్జెట్ పత్రాలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేంద్రం బడ్జెట్ లో విద్య,వైద్యం,ఉపాధి రంగాలతో పాటు తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేసిందని ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి పి.సురేష్ విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి సి.రాజు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎస్.మోహన్ నాయక్, యా ఏఐఎస్ఎఫ్,ఏఐవైఎఫ్, నాయకులు కృష్ణ,సంతోష్, చిన్న, భాస్కర్ రెడ్డి, శంకర్ నాయక్, లలిత, అరుణ సంధ్య తదితరులు పాల్గొన్నారు.

ఆదుకోండి మహాప్రభు

బాలానగర్ : ఈ వాయువు కాలుష్యం వలన గత పది సంవత్సరాల నుండి ఆగమై పోతున్నామని గ్రామస్తులు ఆవేదన రైతుల విలవిల మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్ మండల పరిధిలోని గుండేడు గ్రామంలో గల మహావీర్ పరిశ్రమ నుండి వెదజల్లుతున్న వాయు కాలుష్యం పంట పొలాల పైన మామిడి తోటల. పువ్వుల తోటల పైన కాయగూరల నైన పైన నేలపైన వాయు పేరుకుపోవడంతో మూగజీవాల సైతం మృత్యువాత పడటంతో గత నాలుగు సంవత్సరాల నుండి పరిశ్రమ ఎదుట ధర్నా నిర్వహిస్తున్నప్పటికీ యజమాన్యం పట్టించు కోకపోవడంతో వాయు కాలుష్యం యధావిధిగా గాలిలో వదులుతున్నారు. నేడు శుక్రవారం గ్రామస్తుల సహితం గేటు ముందు ధర్నా నిర్వహిస్తామని గురువారం గ్రామస్తులు తెలిపారు మహబూబ్నగర్ జిల్లా కలెక్టర్ వచ్చి పరిశీలించేంతవరకు ధర్నా కొనసాగిస్తామని రైతులు తెలిపారు

రేషన్ డీలర్ల నూతన కార్యవర్గం ఎన్నిక



నవతెలంగాణ-గండీడ్

మండల కేంద్రంలో గురువారం మండల రేషన్ డీలర్ల సంయుక్త సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేసుకున్నారు.కార్యవర్గ నూతన అధ్యక్షుడిగా గోపాల్ గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. అదేవిధంగా ఉపాధ్యక్షులుగాఎం.వెంకటయ్య, కార్యదర్శిగా పి.జనార్ధన్ రెడ్డి,గౌరవ అధ్యక్షులుగా ప్రవీణగోవర్ధన్ రెడ్డినిఎన్నుకొన్నారు.ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ డీలర్ల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

నవతెలంగాణ- రాజాపూర్

ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన సర్పంచ్ కేస్లీ తిరుమలగిరి గ్రామంలో గల బాల్య నాయక్ తండాలోలో కరెంట్ సరఫరా అయ్యే ట్రాన్స్‌ఫార్మర్ చాలా సార్లు రిపేర్ అయ్యి తండా వాసులకు ఇబ్బంది అయింది. 2 25 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ స్థానంలో కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ను లక్ష్మారెడ్డి చొరవతో స్థానిక సర్పంచ్ కిస్లీ ప్రాంభించారు. కార్యక్రమంలో జగన్ నాయక్,సింగపోగు రవి,రాజు,శివ,సోంల,పాండు,నందు, రవి, నాగేష్, విజయ్,చారి పాల్గొన్నారు.

రక్తదానం చేయాలి ప్రాణదాతలు కావాలి: జడ్పీటీసీ

నవ తెలంగాణ- మిడ్జిల్

అన్ని దానాల కంటే రక్తదానం చాలా గొప్పదని రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని జెడ్పీటిసి శశిరేఖ బాలు అన్నారు. గురువారం మండల కేంద్రంలో ని ఆమె నివాసంలో కార్మిక సంఘం మండల అధ్యక్షులు డేనియల్, టిఆర్ఎస్ మండల నాయకులు వెంకటయ్య తో కలిసి విలేకరుల సమస్యలు ఆమె మాట్లాడారు టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలు సందర్భంగా శుక్రవారం జడ్చర్ల పట్టణంలో మార్కెట్ యార్డులో నిర్వహిస్తున్న సందర్భంగా మిడ్జిల్ మండలంలోని అన్ని గ్రామాల నుండి భారీగా తరలివచ్చి రక్తదాన శిబిరంతోపాటు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడానికి భారీగా తరలిరావాలని వారు కోరారు. అనంతరం 2023 క్యాలెండర్ను స్థానిక పాస్టర్లు సువార్త రాజ్ , దేవదాస్ నాయుడుతో కలిసి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు సువార్త రాజు, తదితరులు పాల్గొన్నారు.

నేడు మెగా రక్తదాన శిబిరం

నవతెలంగాణ -జడ్చర్ల

మాజీ మంత్రి ప్రస్తుత ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి జన్మదిన సందర్భంగా శుక్రవారం మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు రఘుపతి రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన మాట్లా డుతూ గత 18 సంవత్సరాలుగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి జన్మదిన సందర్భంగా పెద్ద ఎత్తున రక్తదాన శిబిరం నిర్వహిస్తూ ఎంతోమంది స్థితిలో ఉన్నవారికి రక్తదానం చేస్తామన్నారు. ఈసంవత్సరం కూడా పార్టీ కార్యకర్తలు నాయకులు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి రక్తదానం చేయాలని ఆయన కోరారు.

పుట్టినరోజు వేడుకలు: ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పుట్టినరోజు సందర్భంగా జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య యువకులకు క్రికెట్ కిట్టు పంపిణీ చేశారు. 12వ వార్డు కౌన్సిలర్ రఘురాం గౌడ్ సి ఎల్ ఆర్ యువసేన ఆధ్వర్యంలో వాలీబాల్ ఫుట్బాల్ క్రికెట్ క్రీడలను ప్రారంభించారు. మూడా డైరెక్టర్ ప్రీతం అనాధ పిల్లలకు లక్ష్మారెడ్డి పుట్టినరోజు సందర్భంగా నిత్యవసర సరుకులు అందజేశారు.

ప్రాజెక్టులపై హైపవర్ కమిటి పర్యవేక్షణ ఉండాలి

- మాజీ మంత్రి, నాగర్‌కర్నూల్ డాక్టర్ నాగం జనార్ధన్‌రెడ్డి

నేను డాక్టర్‌గా వృత్తిని మొదలు పెట్టిన ప్రారంభంలో ఒక 70 ఏండ్ల వృద్ధురాలు వైద్యం కోసం వచ్చింది. వైద్యం పూర్తియిన తర్వాత డాక్టర్ ఫీజు కోసం మడికట్టు దగ్గర బట్టలో చుట్టిన డబ్బులను ఇస్తుంటే చలించి పోయాను. అప్పుడే అనుకున్నా.. పేదల కోసం వైద్యం ఉచితంగా అందించలని నిర్ణయించుకున్నాను. వైద్యం, విద్యతో పాటు రాజకీయాలు వ్యాపారంగా మార్చితే పేదలు ఎక్కువగా నష్టపోతారు. ముఖ్యంగా ప్రాజెక్టుల నిర్వహణ కోసం ఒక హైపవర్ కమిటీ వేయాలని మాజీ మంత్రి నాగం జనార్ధన్‌రెడ్డి అన్నారు. నాగం పాదయాత్ర చేస్తున్న సందర్భంగా నవతెలంగాణతో ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు.

నవతెలంగాణ-
మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి



నవతెలంగాణ : మీరు డాక్టర్‌గా పేదలకు ఏవిధంగా వైద్యం అందజేశారు ?

నాగం : నేను వైద్య వృత్తిలో ఉంటూ... ఏనాడు డబ్బుల కోసం కక్కుర్తి పడలేదు. వైద్యం తర్వాత డాక్టర్ ఫీజుకోసం పేదలను ఏనాడు ఇబ్బంది పెట్టలేదు. ఉత్తమ చికిత్సకోసం హైదరాబాద్ వెళ్లాలంటే అంబులెన్సులకు డబ్బులు లేకుంటే నా సొంత కారులో పంపేవాన్ని.నేను వైద్యంను ఏనాడు వ్యాపారంగా చూడలేదు. కేవలం సేవా బావంగానే చూశాను. వైద్య వృత్తి ప్రారంబం నుండి నేటి వరకు వైద్యం ఉచితంగానే అందిస్తున్నాను. వైద్యశాఖ మంత్రిగా ఉండి ఈ ప్రాంతంలోనే గాదు యావత్ ఆంధ్రప్రదేశ్‌లో అనేక మంది పేదలకు నిమ్స్‌తో పాటు కార్పోరేటు ఆసుపత్రుల్లో వైద్యం అందించేలా కృషి చేశాను.

నవ : మీ కుటుంభ నేపధ్యం ఏమిటి

నాగం : మాది వ్యవసాయ కుటుంభం. పేదలు ఎవ్వరూ.. ఆకలితో ఉండరాదని మానాన్న అనేవారు. రోజుకు రెండు పూటల భోజనం పేదలకు పెట్టేవాళ్లం. ఇలా 25 ఏళ్లపాటు భోజనాలు పెట్టాం. మాకున్న భూములను ఇప్పటికీ పేదలే సాగు చేసుకుంటున్నారు.ఫలితంగా మాకు ఎటువంటి డబ్బులు ఇవ్వరు.

నవ : నేటి రాజకయాలు మీకు ఎలా అనిపిస్తున్నాయి ?

నాగం : ఇప్పటి రాజకీయాలు చూస్తే... బయమేస్తుంది. రాజకీయాలు వ్యాపారంగా మారాయి. కోట్లు ఖర్చు పెట్టి గెలవొచ్చనే బావన వచ్చింది. అలా గెలిచిన వారు ప్రజా సేవ ఎన్నటికీ చేయలేరు. తిరిగి ఆ డబ్బులు రాబట్టదానికే ప్రయత్నం చేస్తారు తప్ప ప్రజా సేవ చేయరు. వందల కోట్లు పెట్టి ప్రజలను ప్రలోభాలకు గురిచేసి ఎన్నికల్లో గెలవడంఅదిఅప్రజాస్వామికం అవుతోంది.

నవ : తెలంగాణ రాష్ట్ర ఆవిర్బావ ఫలితాలు వచ్చాయని భావిస్తున్నారా...

నాగం : తెలంగాణ కోసం యువత 12వందల మంది బలిదానం అయ్యారు. మొదటి దశ తెలంగాణ ఉద్యమంలో 300 మంది అమరులయ్యారు. నీళ్ల నిధులు, నియమాకాలకోసం వీరు కలలు కన్నారు. ఇప్పటి సిఎం కేసీఆర్ తెలంగాణ ఉద్యమంలో ఏనాడూ పాల్గొనలేదు. అనేక సార్లు తెలంగాణ ఉద్యమాన్ని నీరుగార్చడాన్ని చూసి నేను 2011లో తెలంగాణ నగార సమితిని పెట్టాను. తెలంగాణలో జరుగుతున్న బలిదానాలు ఆపాలనే ఉద్దేశ్యంతో బరోసా యాత్ర చేపట్టాను. 2011లోనే ఎల్‌బి నగర్‌లో చారిత్రాత్మక సభ నిర్వహించాను. జోగురామన్న, వేణుగోపాల్ సహకారంతో దీక్ష చేశాను. మేము చేసిన రాజీనామాల వల్ల తెలంగాణలో 101 మంది రాజీనామాల చేశారు. అందరిలాగా గాకుండా స్పీకర్ పార్మట్‌లో రాజీణామా చేసి ఆమోదింప చేసుకున్నాము. కాంగ్రెస్ అదినేత్రి సోనియా పెట్టే బిల్లు ఆమోదిస్తేనే బిజేపిలో చేరుతానని చెప్పి ఆ పార్టీలో చేరాను.

నవ : నేటి పాలన తీరు ఎలా ఉంది ?

నాగం : తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు మన ఆర్థిక పరిస్థితి మెరుగ్గా ఉండేది. నాడు మిగులు ఉంటే నేడు అప్పులకు దారితీసింది. కుటుంభ పాలన వచ్చింది. రాష్ట్రంలో మహిళలకు, దళితులకు స్థానం లేదు. అందుకో ప్రమాదంలో ఉన్న ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవాలని చెబుతున్నాం. కాళేశ్వరం నుండి తెలంగాణలో ఒక ఎకరాకయినా నీరు ఇవ్వడం లేదు. 30 నెలల్లో పూర్తి చేస్తామన్న పాలమూరు రంగారెడ్డి ఐదేళ్లయినా... కోర్టు చిక్కుల్లో పడి ఆగిపోయింది. అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్న కేసీఆర్‌కు రాబోయే కాలంలో ఊచలు లెక్కిందం తప్పదు. ప్రాజెక్టుల్లో వేల కోట్లు సంపాదించి అదే డబ్బుతో తిరిగి గెలవాలని చూస్తున్నారు. నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే ఒక నియంతలాగా పనిచేస్తున్నారు. ఎవరైనా ప్రశ్నిస్తే...వారిని చిత్రహింసలకు గురిచేస్తున్నారు. కేసులు పెట్టి వేదిస్తున్నారు.

నవ : ప్రభుత్వ పథకాలు బాగానే అమలు అవుతున్నాయని కదా ?

నాగం : తెలంగాణ అభివృద్ధి పూర్తిగా కుంటుపట్టింది.గుడు లేని ప్రతి పేదోడికి డబల్‌బెడ్ రూములు నిర్మించి ఇస్తామని చెప్పారు. 8 ఏళ్ల కాలంలో నిర్మాణానికి నోచుకోలేదు. 2014 ఎన్నికలకు ముందు ప్రతి దళిత కుటుంభానికి మూడు ఎకరాల సాగు భూమి ఇస్తామని చెప్పారు. ఉమ్మడి జిల్లాలో 45 వేల మంది సాగు భూమి లేని వారుంటే... ఇప్పటివరకు 16 వందల ఎకరాలను పంచారు.ధరణి వల్ల అసైన్డ్ భూమికి పట్టాలు ఇవ్వడం లేదు. రుణమాఫి చేస్తామన్న హామీ గాలికి పోయింది.అది చేస్తారన్న నమ్మకం లేదు. పంట నష్టపరిహారం, సబ్సిడీ యంత్రాలు, ఎరువులు, పంట బీమా ఇవ్వడం లేదు. విద్యార్థులకు ఫీజు రియంబర్సుమెంటు ఇవ్వడం లేదు. ముఖ్యంగా హాస్టల్‌లో పురుగుల అన్నం నీళ్ల చారు ఇస్తున్నారు. గుడ్లు ఇవ్వడం మానేశారు. ప్రతి కిడ్నీ పేషెంటుకు డయా లసిస్ అంటున్నారు. మీరు విచ్చల విడి మద్యం సరఫరా చేస్తే... డయాలసిస్ గాక మరే మవసరం ఉంటుంది. బస్సు, విద్యుత్ చార్జీలు పెరిగాయి పేదలకు బారంగా మారిన బీఆర్ఎస్‌ను ఇంటికి పంపడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు.

నవ : ప్రజలకు మీరు ఇచ్చే సూచనలు ఏమిటి

నాగం : ప్రజలు తెలివైన వారు. ఎవరెన్ని ప్రలోబాలు పెట్టినా.. వినరు.ముఖ్యంగా గత నా 30 ఏండ్ల రాజకీయ జీవితం చూశారు. ఏనిమిది ఏండ్ల బీఆర్ఎస్ పాలన చూస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో పారదర్శక వైఖరితోఉంటే నాయకులకు ఓటేయండి .. ప్రజాస్వామ్యాన్ని రక్షించాలని కోరుతున్నాను.

నేడు జడ్చర్లలో మెగా రక్తదాన శిబిరం

- మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షులు వెంకట చారి

నవతెలంగాణ- బాలానగర్



జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షులు తెలిపారు. శుక్రవారం జడ్చర్ల నియోజ కవర్గంలో బాగేపల్లి మార్కెట్ యార్డులో నిర్వహించే లక్ష్మారెడ్డి జన్మ దిన సందర్భంగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. బాలానగర్ మండల పరిధిలో సర్పం చులు ఎంపీటీసీలు కార్యకర్తలు అభిమానులు యువకులు అధిక సంఖ్యలో హాజరై రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని కోరారు. పిలిస్తే పలికే ముద్దుబిడ్డ ఆశాజ్యోతి లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని తెలిపారు. ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఉదయం 8:30 గంటలకు గొల్లపల్లిలో కేక్ కట్ అనంతరం జడ్చర్ల ఫ్లైఓవర్ కింద పెద్ద ఎత్తున కేక్ కట్ చేయడం జరుగుతుందని అనంతరం బాదేపల్లి మార్కెట్ యార్డులో రక్తదాన శిబిరాన్ని పరిశీలిస్తారని ఆయన అన్నారు.



విద్యార్థులకు మెటీరియల్ అందజేత

కొత్తకోట : పట్టణ కేంద్రంతో పాటు మండలంలోని అమడబాకుల, అప్పరాల, పామాపురం, మిరాసిపల్లి గ్రామాలలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు అల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్స్ అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జెడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్, జిల్లా విద్యాధికారి రవిందర్‌లు పాల్గొని మాట్లాడుతూ దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి తన తండ్రి జ్ఞాపకార్థం ఆల రఘుపతిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సొంతంగా తయారు చేయించిన పుస్తకాలను విద్యార్థులకు ఉచితంగా అందిస్తున్నారని అన్నారు. అనంతరం విద్యార్థులకు మెటీరియల్‌ను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ గుంత మౌనిక, సీడీసీ చైర్మన్ చెన్నకేశవరెడ్డి, మండల విద్యాధికారి కృష్ణయ్య, పామాపురం సింగిల్ విండో అధ్యక్షుడు వాసుదేవ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి గాడిల ప్రశాంత్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బాలనారాయణ,మాజీ సీడీసీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి, ఉపాధ్యా యులు గోపాల్, అప్పరాల సర్పంచ్ హిమబిందు శంకర్, నాయకులు గులాబీ గోవింద్, అయ్యన్న, అద్వానీ శ్రీను పాల్గొన్నారు.

డబుల్ బెడ్రూం నిర్మాణాల పరిశీలన

పెబ్బేరు : పెబ్బేరు పురపాలక కేంద్ర పరిధిలో జాతీయ రహదారి పక్కన నిర్మిస్తున్న డబుల్ బెడ్రూం ఇండ్లను మున్సిపల్ చైర్పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ సాయి గురువారం పరిశీలించారు. పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణం పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. పనుల నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం పురపాలక కేంద్రం మూడో వార్డులో కొనసాగుతున్న కంటివెలుగు శిబిరాన్ని సందర్శించారు. కార్యక్రమంలో కమిషనర్ జాన్ కృపాకర్, వైస్ చైర్మన్ కర్రే స్వామి, యువ నాయకులు వేణు యాదవ్, మేకల ఎల్లయ్య, సాయినాథ్, మేనేజర్ గణేష్ బాబు, ఏ ఈ రమేష్ నాయుడు, శానిటరీ ఇన్స్పెక్టర్ ఉమామహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిస్టులకే బలం ఎక్కువ : సాంబశివరావు



వనపర్తి : రాష్ట్రంలోని 7, 8 నియోజకవర్గాల్లో తప్ప, తక్కిన చోట్ల బీజేపీ కంటే కమ్యూనిస్టులకే అధిక బలం ఉందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. గురువారం వనపర్తి దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్‌లో సీపీఐ జిల్లా కార్యదర్శి కె విజయ రాములు అధ్యక్షత కామ్రేడ్ డి. చంద్రయ్య సంస్మరణ సభనునిర్వహించారు. ముందుగా కామ్రేడ్ డి. చంద్రయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. పేదలకు ఇళ్ల స్థలాలు ఇంటికి ఐదు లక్షల సహాయం కోసం రాష్ట్రవ్యాప్తంగా పోరాడుతోందన్నారు.తమపై 123 (బి) కఠిన సెక్షన్లతో కేసులు చేశారన్నారు. అయినా రాజీ పడేదిలేదన్నారు. వారికి సీపీఐ అనుకూలమైతే కేసులు ఎందుకు పెడతారన్నారు. మతోన్మాద బిజెపిని అడ్డుకోవటమే ధ్యేయమన్నారు. ఈ సభలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాల నరసింహ, సీపీఎం జిల్లా కార్యదర్శి జబ్బార్, సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా కార్యదర్శి అరుణ్ కుమార్, బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు చెన్న రాములు, డాక్టర్ మురళీధర్ పాల్గొని మాట్లాడారు. సిపిఐ గద్వాల జిల్లా సెక్రెటరీ ఆంజనేయులు, మహబూబ్ నగర్ జిల్లా కార్యదర్శి బాలకిషన్, నారాయణపేట జిల్లా కార్యదర్శితో పాటు డి చంద్రయ్య సతీమణి బాలమ్మ, సీపీఐ పట్టణ కార్యదర్శి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుల సంక్షేమానికి కృషి



వనపర్తి : వికలాంగుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం పని చేస్తుందని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సతీమణి సింగిరెడ్డి వాసంతి అన్నారు. గురువారం వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దివ్యాంగుల సంక్షేమ శాఖ నుంచి మంజూరైన నాలుగు త్రిచక్ర వాహనాలను ఆమె లబ్ధిదారులకు అందజేశారు. రామకష్ణ (ఖిల్లా ఘణపురం), నాగరాజు (అల్వాల, పెద్దమందడి), వడ్ల శేఖరాచారి (పెబ్బేరు), నాగరాజు (చిట్యాల, వనపర్తి) లకు వనపర్తి పట్టణ మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్‌తో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా గట్టు యాదవ్ మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

పిన్నెంచర్లను సందర్శించిన డీఎస్పీ

ఆత్మకూరు : ఆత్మకూరు మండలంలోని పిన్నంచర్ల గ్రామాన్ని వనపర్తి డీఎస్పీ ఆనంద్ రెడ్డి గురువారం సందర్శించారు .గత నెల 26న గ్రామంలో కాలువ నిర్మాణ విషయంలో జరిగిన ఘర్షణపై విచారణ చేపట్టారు. గ్రామంలోని ఫిర్యాదుదారుడు, గ్రామస్తులతో జరిగిన సంఘటన వివరాలు తెలుసుకున్నారు. ఆయన వెంబడి ఆత్మకూరు సీఐ కే.ఎస్ రత్నం ,ఎస్సై పుట్ట మహేష్‌గౌడ్ ఉన్నారు.

రేచింతలకు బస్సు నడపాలని వినతి

ఆత్మకూరు : ఆత్మకూరు మండలంలోని రేచింతల గ్రామానికి బస్సు నడపాలని గ్రామ స్తులు కోరారు.గురువారం ఆత్మకూరు పట్టణంలో విలేకరులతో వారు మాట్లాడుతూ.. రేచింతల ఆత్మకూరు పట్టణానికి 25 కిలోమీటర్ల దూరంలో ఉందని, ఆటోలు కూడా లేవని గ్రామ పరిసర 6 గ్రామాల ప్రజలు ఆత్మకూరు పట్టణానికి వివిధ మండల కార్యాలయాలు, బ్యాంకు పనుల నిమిత్తం ప్రతిరోజు ఆత్మకూర్‌కు వస్తుంటారని తెలిపారు. ఇదివరకు పెబ్బేరు ఆత్మకూరు సెటిల్ బస్సు నడిపే వారని, గత వర్షాకాలంలో రేచింతల శాఖాపూర్ మధ్య గల ఊక చెట్టు వాగు బ్రిడ్జి కొంత దెబ్బతినడంతో రాకపోకలు నిలిచిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. పెబ్బేరు - ఆత్మకూరు షటిల్ బస్సులు నడపాలని కోరారు .ఈ విషయంపై ఇదివరకు వనపర్తి డిపో మేనేజర్ దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ అలివేలు బిసన్న, రే చింతల గ్రామ భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు కుమ్మరి వెంకటన్న ,గ్రామ బీఆర్ఎస్ జనరల్ సెక్రెటరీ గొల్ల నరసింహ యాదవ్, బీఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు అమలు చేయాలి

పానగల్ : గ్రామంలో నెలొన్న సమస్యలను పరిష్కరించాలని సర్పంచ్ శాంతమ్మ కోరారు గురువారం గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ శాంతమ్మ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు గ్రామ సభలో విద్యుత్ సమస్య, అదనపు ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు, ఎస్టీ కార్పొరేషన్ రుణాల మంజూరు , ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్లు ఇవ్వాలని,పింఛన్ ఇవ్వాలని గ్రామ పంచాయతీకి పది నెలల నుంచి రావాలసిన గ్రామపంచాయతీ నిధులు వెంటనే విడుదల చేయాలని తదితర సమస్యలపై గ్రామ సభ ద్వారా ఏకగ్రీవంగా తీర్మానాన్ని చేయాలని ప్రజలు కోరారు. ప్రజలు వచ్చిన ఫిర్యాదు మేరకు ఈ అంశాలపై గ్రామ సభ ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. కార్యక్రమంలో ఆ గ్రామ కార్యదర్శి నర్మదా వివిధ శాఖల అధికారులు అంగన్‌వాడీ, ఆశ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి

కొత్తకోట : ఎస్సీ సర్టిఫికెట్ పొందాలని ఆశించిన బీసీ నాయకుడు మహంకాళి సురేష్ ను, నోటరీని, దీనిని పైరవీ చేసిన అంజలయ్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎస్సీ కుల సంఘాల నాయకులు తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ కొత్తకోటలో ఇలాంటి పైరవీకారుల వల్ల ఇది వరకు దాదాపు10 మంది బీసీ, అగ్రకుల నాయకులకు ఎస్సీ సర్టిఫికెట్‌లు ఇచ్చారని మండిపడ్డారు. మహంకాళి సురేష్ డబ్బులు ఎరా చూపి మా కుల సర్టిఫికెట్ పొందాలని చూశాడని అతనిపై రెవెన్యూ శాఖ నుంచి పోలీసు స్టేషన్లో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయించాలన్నారు. ఎవరు ఎస్సీలు ఎవరు బీసీలో క్షుణ్ణంగా పరిశీలన చేసి నోటరీ ఇవ్వాలని రెవిన్యూ అధికారులు నోటరీకి ఆదేశాలు జారీ చేయాలన్నారు. కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు కిరణ్ కుమార్, రాకేష్, నవీన్ కుమార్, శ్యాం, పవన్, రాజు, కుమార్ పాల్గొన్నారు.

దుస్తుల పంపిణీ

వనపర్తి రూరల్ : వనపర్తి మున్సిపాలిటీలో పనిచేస్తున్న శానిటేషన్ సెక్షన్, కామాటీలకు టెస్కో ద్వారా వచ్చినటువంటి దుస్తులను అందజేసినట్లు మున్సిపల్ శానిటేషన్ ఎస్ఐ రమేష్ తెలిపారు. మగవారికి రెండు జతలు, రెండు టవాల్లు, ఆడవారికి రెండు జతల దుస్తులు అందజేశారు. కార్యక్రమంలో నరసింహ , గంధంసింగ్ ,సింగోటం ,గంధం శాంతన్న , కృష్ణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

కొత్తకోట : మండలంలోని అమడబాకుల గ్రామంలో గొర్రెల కాపరుల సంఘం జిల్లా అధ్యక్షులు కొల్లంపల్లి యాదవ్ తండ్రి మృతి చెందారు. ఈ విషయాన్ని తెలుసుకున్న దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి బాధిత కుటుంబాన్ని గురువారం పరామర్శించారు. అనంతరం ఇదే గ్రామంలో వెంకటేశ్వర్ గౌడ్ మేనకోడలి వివాహంలో వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్, ఎంపీపీ గుంత మౌనిక, సీడీసీ చైర్మన్ చెన్నకేశవ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ విశ్వేశ్వర్, జిల్లా అధికార ప్రతినిధి గాడిల ప్రశాంత్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బాలనారాయన, మాజీ సీడీసీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి, మాజీ వార్డు సభ్యుడు సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు తీరని అన్యాయం

- ఉపాధికి ఉరి కేంద్రబడ్జెట్
- కేంద్ర బడ్జెట్‌కు నిరసనగా సీపీఎం, రైతుసంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల ధర్నా



నవతెలంగాణ - వనపర్తి, అమరచింత / కొత్తకోట/ చిన్నంబావి : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి గత సంవత్సరం కంటే 35 శాతం పైబడి నిధులను తగ్గించి ఆ పథకానికి ఉరేసిందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మేకల ఆంజనేయులు అన్నారు. ఉపాధి హామీ పథకానికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను నిరసిస్తూ వనపర్తి జిల్లా కేంద్రం సమీపంలోని పాల కేంద్రం దగ్గర వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బడ్జెట్ ప్రతులను గురువారం దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.కేంద్ర ప్రభుత్వం పెట్టుబడిదారులకు, భూస్వాములకు కొమ్ముగాసేలా కోట్లాది రూపాయలను రాయితీ లుస్తూ బడ్జెట్లో 60 శాతం పైబడి వీరిద్దరికీ కేటాయింపులు చేసి, కూలీలకు మొండి చేయి చూపి నట్టేట ముంచేలా నేటి బడ్జెట్లో కేటాయింపులు చేసిందన్నారు. కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి నిధుల కేటాయింపుల్లో కోతలు విధించడం దుర్మార్గమని రైతు సంఘం జిల్లా కార్యదర్శి ముమ్మడి పరమేశ్వర చారి అన్నారు. వ్యవసాయ రంగానికి కేంద్రం ప్రకటించిన బడ్జెట్‌పై ఆయన మాట్లాడారు. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం ఆచరణలో మాత్రం వ్యవసాయ రంగానికి కోతలు విధించడం దారుణమన్నారు. అలాగే తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బీ వెంకటేష్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్ అజయ్ , సీపీఎం మండల కార్యదర్శి ఎస్ రాజులు మాట్లాడారు. కేంద్ర బడ్జెట్ పేదల నోట్లో మట్టి కొట్టిందని, ఉపాధి, రైతులకు అన్యాయం చేసిందన్నారు. అమరచింత బస్టాండ్ కూడలీలో , కొత్తకోట మండలం , మదనాపురం మండలం కేంద్రంతో పాటు మండలంలోని అజ్జకోలు గ్రామంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో కేంద్రబడ్జెట్‌కు వ్యతిరేకంగా ధర్నా నిరసన నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలు , రైతులు కేంద్రబడ్జెట్‌పై ఎన్నో ఆశ లతో ఎదురు చూస్తున్న బడ్జెట్లో మాత్రంపేదల నోట్లో మట్టి కొట్టిందని ఆరోపించారు.కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌కు నిరసనగా దేశ వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలకు పిలుపు నిచ్చాయని అన్నారు. గ్రామీణ ఉపాధికి గత బడ్జెట్లో రూ. 89 కోట్ల కేటాయించిన మోడీ ప్రభుత్వం ఈ బడ్జెట్ లో మాత్రం 60 వేల కోట్ల కేటాయించిందన్నారు.40 శాతం పైగా నిధులను తగ్గించడం అంటే గ్రామీణ ఉపాధి హామీ చట్టం ద్వారా పనిని కల్పించే బాధ్యత నుంచి తప్పుకోవాలని చూడటం దారుణం అని అన్నారు. దేశంలో 15 కోట్ల కుటుంబాలను ఉపాధికు దూరం చేయడమే అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గత సంవత్సరం2,87,194 కోట్లను కేటాయించిన కేంద్ర ప్రభుత్వం, ఈ బడ్జెట్లో



అమరచింతలో..

మాత్రం1,97,350 కోట్లకు తగ్గించడం సరైంది కాదని ఆరోపించారు. అంటే సబ్సిడీ బియ్యం ,గోధుమలు పామాయిల్, పిండి వంటివి అందించే బాధ్యత నుంచి తప్పు కునేందుకు చూస్తున్నట్లు కనిపిస్తున్నది అన్నారు. రైతులకు అందించే ఇన్పుట్ సబ్సిడీ రెండు లక్షల 25 వేల కోట్లు గత బడ్జెట్లో కేటాయించిన ప్రభుత్వం ఈ బడ్జెట్లో1,75 వేల వేల కోట్లకు తగ్గించిందనీ పేర్కొన్నారు. ఒక యూరియా పైనే రూ.15 వేల కోట్లను తగ్గించడం రైతుల గుండెల్లో ఆందోళన కలిగిస్తుందని వాపోయారు. విద్య , వైద్యం రంగాల పైన గతం కంటే నామమాత్రం రూ.2000 కోట్లు కేటాయించి చేతులు దులుపుకోవడం దుర్మార్గమని దుయ్యపట్టారు. గ్రామీణ ప్రాంత ప్రజల ప్రయోజనాలను కార్పొరేట్ బహుళజాతి సంస్థలకు తాకట్టు పెట్టే పద్ధతిలో కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ కేటాయింపులు ఉన్నాయని విమర్శించారు. వ్యవసాయ రంగంలో యాంత్రికరణ వాణిజ్య పంటలు పెరిగిపోతున్న సందర్భంలో వ్యవసాయంలో పనులు దొరకడం లేదు కూలీలకు. చేతినిండా పని కల్పించాలంటే కేంద్ర బిజెపి ప్రభుత్వం ?1,80,000 కోట్ల రూపాయలు కేటాయించాలి, ప్రతి జాబ్ కార్డు కు 200 రోజుల పని దినాలు, రూ. 600లు కూలీని ప్రకటించాలన్నారు. ఈ బడ్జెట్ పైన పునర్ ఆలోచన చేయాలని డిమాండ్ చేశారు. బడ్జెట్‌ను నిరసిస్తూ చిన్నంబావి మండల కేంద్రంలో వాల్మీకి చౌరస్తాలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బడ్జెట్ ప్రతులను దహనం చేశారు. ఆయా కార్యక్రమాల్లో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మేకల ఆంజనేయులు , కురుమయ్య , అంజిరెడ్డి, రైతు వ్య వసాయ కార్మిక సంఘం నాయకులు నరసింహ, మోహన్ ,బెక్కం విష్ణు, ఫయాజ్, జహంగీర్ ,ఆటో వెంకటేష్, తాయి శీను విష్ణు , సీపీఎం నాయకులు చెన్నయ్య, అజయ్, మణివర్ధన్, మన్యం, సత్యనారాయణ, భగత్, సిపిఎం పార్టీ మండల నాయకులు వెంకట్రాములు , చెన్నయ్య ప్రసాద్, చిరంజీవి, అమాలి సంఘం నాయకులు నాగరాజు, విజయ్, తిరుపతి, సవరన్న తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్ ప్రతుల దహనం

వనపర్తి : సామాన్యులకు వ్యతిరేకంగా కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రతులను అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో దహనం చేశారు. బడ్జెట్‌కు వ్యతిరేకంగా చేపట్టిన నిరసనలో భాగంగా లక్ష్మీ నరసింహ కాలనీలో ఐద్వా నాయకులు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి సాయిలీల మాట్లాడారు. 2023-24 సంవత్సరానికి కేంద్ర బడ్జెట్ రూ.45,03,097 కోట్లతో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటులో ప్రవేశపెట్టారన్నారు. భారత దేశంలో దరిద్రం లేకుండా చేస్తామని, ఉపాధి హామీ పథకానికి 29 వేల కోట్లు తగ్గించిందన్నారు. ఆహార సబ్సిడీ సంవత్సరానికి 50 శాతం తగ్గించారన్నారు. పాలమూరు రంగారెడ్డి జాతీయ హొదా ఊసే లేదన్నారు.బడ్జెట్లో మహిళల గురించి ఊసే లేదన్నారు. బడ్జెట్‌ను రివైజ్ చేయాలని ఐద్వా డిమాండ్ చేస్తుందన్నారు. పట్టణ కేంద్రాల్లో నిరసన వ్యక్తం చేశామన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు రేణుక, శోభ, రంజాన్‌బీ, పార్వతి, శేషమ్మ, సుశీలమ్మ, జ్యోతి పాల్గొన్నారు.

పేదలకు ప్రాధాన్యతేదీ..?

కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో దేశంలోని పేదలకు ప్రాదాన్యం ఎక్కడిచ్చారని సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు ప్రశ్నించారు. ఫిబ్రవరి 2న కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌కు నిరసనగా వనపర్తి పట్టణం డిపో దగ్గర ఉన్న పెట్రోల్ బంక్ దగ్గర సిఐటియు వనపర్తి కమిటీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సంద ర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు మాట్లాడుతూ 45 లక్షలా 3,097 కోట్ల భారీ బడ్జెట్ ప్రవేశపెట్టామని ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ చెప్పారన్నారు. కానీ దరిద్రం లేని భారతదేశాన్ని నిర్మిస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. దరిద్రులను పెంచే బడ్జెట్‌గా ఈ బడ్జెట్‌కు టైపులు ఉన్నాయని విమర్శించారు. విద్యలో 33వ స్థానం, ఆరోగ్యంలో 66వ స్థానానికి ఎగబాకిందన్నారు. ఎస్సీలకు 16 శాతం జనాభా ఉంటే 3.5 శాతం, ఎస్టీలు 8 శాతం ఉంటే 2.7 శాతం బడ్జెట్ కేటాయింపులు చేశారన్నారు.ఈ బడ్జెట్ను ప్రజావ్యతిరేక బడ్జెట్‌గా కార్పొరేట్లకు ఎన్పీఏల పేరుతో రూ.12 లక్షల కోట్ల రుణాలు రద్దు చేసిన ప్రభుత్వంగా పేరొందనుందని ఎద్దేవ చేశారు. ఇది పేదలకు సామాన్య ప్రజలకు ఉపయోగపడే బడ్జెట్ కాదని విమర్శించారు. కార్యక్రమంలో సీఐటీయూ సీనియర్ నాయకులు డీ కురుమయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గంధం మధన్, నాయకులు సి.పుల్లయ్య డి. బాలరాజు, జి. రాబర్ట్, తోపుడుబండ్ల కార్మిక సంఘం అధ్యక్షులు బాలస్వామి, కార్యదర్శి భాస్కర్, ఐకెపి వివోల సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటయ్య పాల్గొన్నారు.



చిన్నంబావిలో..



అమరచింతలో..

అర్హులందరికీ డబుల్ బెడ్రూం ఇవ్వాలి

అమరచింత : దుంపాయి కుంటలో గుడిసెలు వేసుకున్న లబ్ధిదారులకు పొజిషన్ హద్దులు చూయించి, ఇండ్లు నిర్మించి ఇవ్వాలని సీపీఎం మండల కార్యదర్శి జీఎస్ గోపి, మండల నాయకులు అజయ్ డిమాండ్ చేశారు. అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలో గుడిసెల భూ పోరాటం కొనసాగుతుంది. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఇన్ని రోజుల దీక్ష చేస్తున్నప్పటికీ ప్రభుత్వ అధికారులు స్పందించకపోవడంతో సీపీఎం ఆధ్వర్యంలో గతంలో మీరు ఇచ్చిన ప్లాట్ లోనే ఇంట్లో నిర్మించి ఇవ్వాన్నారు. సీపీఎం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు జిల్లావ్యాప్తంగా తహసీల్దార్ కార్యాలయాల వద్ద ధర్నా, నిరసన నిర్వహించి వినతి పత్రాలు సమర్పించాలని ఆదేశాల మేరకు.. ధర్నా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ధర్నా కార్యక్రమానికి దుంపాయి కుంటలో గుడిసెలు వేసుకున్న లబ్ధిదారులందరూ కుటుంబాలతో సహా తప్పనిసరి హాజరై ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. తహసీల్దార్ షేక్ చాంద్ పాషాకు డిమాండ్స్ తో కూడిన వినతి పత్రాన్ని అందించనున్నట్లు వివరించారు

ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

ఆత్మకూర్ : పట్టణంలో ప్రభుత్వ వైద్యశాల గురువారం తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్, సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలనివినతి పత్రాన్ని రైతులకు అందజేయడం జరిగింది. ఈ సంద ర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి శ్రీహరి మాట్లాడుతూ.. నేటినుంచి జరగబోయే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 26 వేల మంది ఆశ వర్కర్లు పనిచేస్తున్నారని పేర్కొన్నారు. కనీస వేతనం రూ. 26,000 ఇవ్వాలని, పీఎఫ్, ఐఎస్ఐ సౌకర్యం ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. జనవరి 18 నుంచి నిర్వహిస్తున్న కంటి వెలుగు పనికి అదనంగా డబ్బులు చెల్లించాలన్నారు. ఆశలకు పనిభారం తగ్గించాలని , జాబు చార్ట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆశలకు ప్రసూతి సెలవులు ఇవ్వాలని తదితర డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆశావర్కర్లు సత్యమ్మ , పుష్పలత, గోపాలమ్మ ,నవనీత, ఆకాంక్ష, జ్యోతి, రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

కొత్తకోటలో ధర్నా ..

కొత్తకోట : మండల కేంద్రంలో ఆశ కార్యకర్తలు ప్రభుత్వ ప్రాథమిక ఆసుపత్రి ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశా కార్యకర్తల యూనియన్ జిల్లా కోశాధికారి జె భాగ్య మాట్లాడుతూ ఆశ కార్యకర్తలకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం , ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్, మంజుల, రజిత, అనసూయ, గోవిందమ్మ, భాగ్యలక్ష్మి, స్వాతి, చంద్రకళ, గీత, పుష్ప పాల్గొన్నారు.

అఖండ భజన పోస్టర్ల ఆవిష్కరణ

పెబ్బేరు : మున్సిపల్ కేంద్రంలోని ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో ఫిబ్రవరి 15న జరిగే కార్యక్రమాలపై ఆహ్వాన వాల్‌పోస్టర్లను గురువారం విడుదల చేశారు. 12 గంటల పాటు అభిషేకాలు, అఖండ భజన కార్యక్రమాలపై ఆహ్వాన కరపత్రాన్ని ఆలయ కమిటీ సభ్యులు, అఖిల భారతఅయ్యప్ప దీక్ష ప్రచార సమితి సభ్యులు ఆవిష్కరించారు.

కంటి వెలుగు ప్రారంభం

ఆత్మకూర్ : పట్టణంలోని మూడో వార్డులో పాత మున్సిపాలిటీ కార్యాలయంలో గురువారం కంటివెలుగు కార్యక్ర మాన్ని స్థానిక చైర్పర్సన్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రజలు వినియో గించుకోవాలన్నారు. అనంతరం వార్డులో కంటి వెలుగు కార్యక్రమం పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి, ము న్సిపల్ కమిషనర్ రమేష్, వార్డు కౌన్సిలర్ అశ్విని కుమార్, బీఆర్ఎస్ మం డల అధ్యక్షుడురవికుమాంయాదవ్, వార్డుప్రజలు, వైద్యసిబ్బంది, పాల్గొన్నారు.

ఎమ్మెల్యే దిష్టిబొమ్మ దగ్ధం



వనపర్తి రూరల్ : అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు బహుజన్ సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు మాయావతిపై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ బీఎస్పీ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రంలోని రాజీవ్‌చౌక్‌లో గురువారం రాస్తారోకో నిర్వహించి ఎమ్మెల్యే దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పసుపుల రామకృష్ణ , జిల్లా ఇ న్చార్జి గణపురం కృష్ణ , జిల్లా అధ్యక్షులు నాగన మో ని చెన్నరాములు మా ట్లాడుతూ కుల వివక్షకు వ్యతిరేకంగా సామాజిక పరివర్తన కోసం తన జీవితాన్ని త్యాగం చేసినటువంటి ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన మాయావతిని విమర్శించే అర్హత గువ్వలకు లేదన్నారు. అదేవిధంగా పోలీస్ శాఖకు వన్నెతెచ్చిన పోలీస్ అడిషనల్ డీజీపీగా పనిచేసిన డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్‌ను విమర్శించే అర్హత లేదని అన్నారు. నీళ్ల నిధులు నియామకాలు అనే పేరుతో గద్దెనెక్కిన టీఆర్ఎస్ ప్రజలను మభ్యపెడుతూ కాలయాపన చేస్తున్నారన్నారు. ఆయా సమస్యలను తీర్చడంలో విఫలమైందని అన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చిరంజీవి, మిద్దె మహేష్, ములగర తిరుమలేష్ ,గట్టు మన్యం, ఎల్ల స్వామి, బండారి సుజాత ,మండలాల కమిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



బీటి రోడ్డు కోసం రోడ్డెక్కిన తిమ్మినోని పల్లి గ్రామస్తులు..

వెల్దండ : వెల్దండ మండల పరిధిలోని తిమ్మి నొని పల్లి గ్రామానికి బీటీ రోడ్డు మంజూరు చేయాలని గ్రామ ప్రజలు గురువారం రోడ్డెక్కి ధర్నా చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రామచంద్రారెడ్డి , నాయకులు గండికోట రాజు , హరి కిషన్ తదితరులు అధ్వర్యంలో శ్రీశైలం - హైదరాబాద్ జాతీయ రహదారి కొట్ర చౌరస్తా వద్ద కు గ్రామ ప్రజలతో పెద్ద ఎత్తున చేరుకొని రోడ్డు పై బైటాయించి ధర్నా రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ.. ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ కక్షపూరితంగా మా గ్రామానికి బీటీ రోడ్డు రాకుండా చేస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో గ్రామస్తులు జంగారెడ్డి, పావని , రవి గౌడ్ , రమాకాంత్ రెడ్డి , శివ , మహేష్ , గోపాల్ నాయక్ , కిషన్ నాయక్, రాము తదితరులు పాల్గొన్నారు.



మన ఊరు మనబడి పనుల పురోగతిని పెంచాలి

- అదనపు కలెక్టర్ మను చౌదరి



నవతెలంగాణ- కందనూలు

మన ఊరు - మన బడి కార్యక్రమం కింద చేపట్టిన ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా అన్ని హంగులతో ఆకట్టుకునేలా తీర్చిదిద్దాలని అదనపు కలెక్టర్ మనూ చౌదరి సంబంధిత అధికారులకు సూచించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో మన ఊరు మనబడి పనుల పురోగతి, ఎఫ్టీఓల జనరేట్, మోడల్ స్కూల్స్ పనుల పురోగతి, తదితర అంశాలపై విద్య, ఇంజనీర్ శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. ఇప్పటికే పూర్తయిన సివిల్ వర్క్స్ తో పాటు పెయింటింగ్, సంప్, టాయిలెట్లు, కిచెన్ షెడ్లు, ఫ్లోరింగ్ , ఫినిషింగ్, తదితర పనులు సొంత ఇంటి పని తరహాలోనే పాఠశాలల్లోనూ మౌలిక సదుపాయాల కల్పన ఉండేలా చొరవ చూపాలని సంబంధిత ఎంఈఓలకు సూచించారు. మన ఊరు మనబడిలో చేపట్టిన మోడల్ స్కూల్స్ ను ఈ నెల 15 లోగా అన్ని హంగులతో పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డిఇఓ గోవిందరాజు, ఇంజనీరింగ్ శాఖల ఈఈలు దామోదర్ రావు, డీఈలు ప్రతాప్, దుర్గాప్రసాద్, ఎంఈఓలు, విద్యా శాఖ కో ఆర్డినేటర్ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి చెరుకూరు జీపీకి నిధులు మంజూరు..

నవ తెలంగాణ- వెల్దండ

ఉమ్మడి చెరుకూరు గ్రామ పంచాయతీ పరిధిలోని చెరుకూర్ , బర్కత్ పల్లి, గానుగట్టు తండా గ్రామపంచాయతీలలో సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.45 లక్షలు మంజూరైనట్లు చెరుకూర్ మాజీ సర్పంచ్ , బీ ఆర్ ఎస్ నాయకులు గోపాల్ నాయక్ అన్నారు. గురువారం వెల్దండ కేంద్రంలో గానుగట్టు తండా సర్పంచ్ పత్యా నాయక్ తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సహకారంతో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా చేరుకూర్ గ్రామంలో సీసీ రోడ్లు నిర్మాణానికి రూ 5 లక్షలు , గానుగట్టు తండా లో సీసీ రోడ్డు నిర్మాణానికి రూ5 లక్షలు , నారాయణపూర్ తండాలో సీసీ రోడ్డు నిర్మాణానికి రూ. 10 లక్షలు , బర్కత్ పల్లి గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణానికి రూ 25 లక్షల నిధులు కేటాయించడం హర్షించదగ్గ విషయమన్నారు. సిసి రోడ్ల నిర్మాణానికి నిధులు కేటాయించిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాజీ సర్పంచ్ గోపాల్ నాయక్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తవుర్య నాయక్ తదితరులు ఉన్నారు.

8న ఉచిత కంటి ఆపరేషన్ క్యాంపు

నవతెలంగాణ- కందనూలు

జిల్లా ఆసుపత్రి నాగర్ కర్నూల్ లో ఉచిత కంటి ఆపరేషన్ క్యాంపు, ఉచిత కంటి పరీక్షల శిబిరం ఏర్పాటు చేయనైనది. నాగర్ కర్నూలు ల్ జిల్లా ఆసుపత్రి సూపరింటెంట్ డాక్టర్ రమేష్ చంద్ర, జనరల్ ఆస్పత్రి సూపారిడెంట్ డాక్టర్ రఘు,మరియు కంటి వైద్య నిపుణులు డాక్టర్ శైలజ, డాక్టర్ డి. పవన్ కుమార్ రెడ్డి ,.శివ రెడ్డి శిబిరంలో రోగులను కంటి పరీక్షలు చేస్తాన్నారు. మరిన్ని వివరాలకు సెల్ నెంబర్ 8106333324, 9440454284ను సంప్రదించాలని కోరారు.

కంటి వెలుగు శిబిరాన్ని ఆకస్మిక తనిఖీ

నవ తెలంగాణ- కందనూలు

నాగర్ కర్నూల్ జిల్లా నెల్లికొండలో నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని జిల్లా వైద్య ,ఆరోగ్య శాఖ అధికారి డా.కె. సుధాకర్ లాల్ ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతు..జిల్లాలో కంటి వెలుగు అమలులో విజయవంతంగా నిర్వహిస్తున్నామన్నారు. ఏ విధమైన అలసత్వం ప్రదర్శించకుండా నిర్దేశించిన లక్ష్యం చేరాలని సూచించారు. అనంతరం లబ్దిదారులతో మాట్లాడారు.ఈ కార్యక్రమంలో వైద్య అదికారులు, వైద్య సిబ్బంది, పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి చేయూత..

వెల్దండ : వెల్దండ మండల పరిధిలోని కొట్ర గ్రామంలో వీరమంళ్ళ లింగమ్మ ఇటీవల మృతి చెందారు. మృతురాలి కుటుంబాన్ని బిఆర్ఎస్ జిల్లా నాయకులు, కొట్ర సేవ సమితి అధ్యక్షులు రవీందర్ రావు గురువారం కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. అనంతరం వారి కుటుంబానికి ఆర్థిక సాయంగా 25 కేజీల బియ్యం 9 రకాల నిత్యవసర సరుకులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బుత్కరి మల్లేష్ , కొప్పు వెంకటయ్య , భోగరాజు అర్జున్ , కడారి వీరేందర్ , నరసింహ , సహదేవ్ , యాదయ్య ఉన్నారు.

అతిథి అధ్యాపకుల కోసం దరఖాస్తుల ఆహ్వానం

కందనూలు : తాత్కాలిక అతిథి అధ్యాపకుల నియామకానికి అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవలసిందిగా నెల్లికొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాల సైన్సెస్ ప్రిన్సిపల్ కమర్ షాజహాన్ సుల్తాన ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీలో ఇంగ్లీష్ సబ్జెక్ట్ బోధించడానికి అభ్యర్థులు దరఖాస్తు చెసుకోవాలని ధరఖాస్తుకు అభ్యర్థులు ఏంఎ ఇంగ్లిష్ పూర్తిచేసి ఉండి కనిష్టంగా 55 శాతం మార్కులు కలిగి ఉండాలని తెలిపారు. Ph.D,NET,SET ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు. 06-02-2023 సాయంత్రం నాలుగు గంటల వరకు కళాశాలలో అప్లై చేసుకోవాలని సూచించారు.

రెడ్ క్రాస్ సొసైటీ భవన నిర్మాణానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ - కందనూలు

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రానికి చెందిన సామాజిక ,విద్యావేత్త,రిటైర్డ్ పాల్ టెక్నికల్ కళాశాల ప్రిన్సిపాల్ చింతల పల్లి భాస్కర్ రావు నాగర్ కర్నూల్ లో రెడ్ క్రాస్ సొసైటీ భవన నిర్మాణానికి లక్షరూపాయల ఆర్థిక సాయం సొసైటీ జిల్లా కార్యదర్శి రమేష్ రెడ్డి కి అందజేశారు.ఈ సందర్భంగా చింతల పల్లి భాస్కర్ రావు మాట్లాడుతూ రక్తం కృత్రిమంగా తయారు చేయడం కష్టమని, యువత రక్తదానం కు స్వచ్ఛందంగా ముందుకు రావాలని, రక్తదానం మహాదానమని,రెడ్ క్రాస్ సొసైటీ సేవలు సమాజానికి చాలా ఉపయోగమన్నారు.ఈ కార్యక్ర మంలో చింతల పల్లి భాస్కర్ రావు, రమేష్ రెడ్డి,ఫషీయోద్దీన్, యాదగిరిరావు, ఫిజిక్స్ అరుణ్ కుమార్, అల్తాఫ్,సత్యం తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఓసీ లెటర్ అందజేత

తాడూరు : 1 లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసీ లెటర్ అందజేసిన ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి గుండే సంబంధిత సమస్యతో బాధపడుతున్న కేంగురి సింధూజా కు మెరుగైన వైద్య చికిత్స కొసం 1 లక్షల 50 వేల రూపాయల అందజేశారు. తాడూర్ మండలం లోని పాపగల్ గ్రామానికి చెందిన కేంగురి సింధూజకు గత కొన్ని రోజులుగా గుండే సంబంధిత సమస్యతో బాధ పడుతూ ఆర్థిక పరిస్థతులతో మెరుగైన వైద్య చికిత్స చేయించు కోలేక పోయారు. స్థానిక నేతలు ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి దృష్టికి తీసుకు రావడంతో వెంటనే స్పందించిన తన సిఫార్స్ మేరకు హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో వారికి మెరుగైన వైద్య చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ. 1 లక్షల 50 వేల ఎల్ఓసీ లెటర్‌ను మంజూరు చేసి వారి కుటుంబ సభ్యులకు అందించారు.

9 మంది పేకాటరాయుళ్లు అరెస్ట్

కందనూలు : నాగర్ కర్నూల్ జిల్లా మండల పరిధిలోని నాగనోలు వనపట్ల వెళ్లే పొలాలలో బుధవారం సాయంత్రం పేకాట ఆడుతున్న సమాచారం తెలుసు కున్న ఎస్సై విజయ్ కుమార్ సిబ్బందితో దాడి చేశారు. 9 మందిని 14 వేల రూపాయల స్వాధీనం చేసుకున్నారు.కేసు నమోదు చేసినట్లు వారు తెలిపారు.

కల్వకుర్తిలో ఘోర రోడ్డు ప్రమాదం

- ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి

నవతెలంగాణ- కల్వకుర్తి

కల్వకుర్తి పట్టణంలో గురువారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. పట్టణంలోని నాగర్ కర్నూల్ రోడ్డులో ఎదురెదురుగా వస్తున్న వాహనాలు ఢీకొనడంతో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. కల్వకుర్తి పట్టణంలోని ఇందిరానగర్ కాలనీకి చెందిన కడమంచి శ్రీకాంత్ 20, మేడి పూర్ గ్రామానికి చెందిన శంకర్ లు మృతి చెందారు. మరో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. నాగర్ కర్నూల్ వైపు వస్తున్న మోటార్ సైకిల్ స్కూటీని ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది ప్రమాదంలో రెండు వాహనాలు నుజ్జు నుజ్జు అయ్యాయి ఈ సంఘటనపై స్థానిక ఎస్సై రమేష్ యాదవ్ కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

తిరోగమన ప్రజావ్యతిరేక కేంద్ర బడ్జెట్

- కొల్లాపూర్ పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించాలి
- నాగర్ కర్నూల్ జిల్లా సీపీఐ(ఎం) జిల్లా ప్రధాన కార్యదర్శి వర్ధం పర్వతాలు



నవతెలంగాణ- కొల్లాపూర్

పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించాలి నాగర్ కర్నూల్ జిల్లా సీపీఐ(ఎం) జిల్లా ప్రధాన కార్యదర్శి వర్ధం పర్వతాలు అన్నారు. గురువారం కొల్లాపూర్ మండల కేంద్రంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పత్రాలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023-24 సంవత్సరానికి కేంద్ర బడ్జెట్‌ను రు.45,03,097 కోట్లతో ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ఈ రోజు పార్లమెంటులో ప్రవేశపెట్టారు. ఈసందర్భంగా భారతదేశంలో దారిద్ర్యం లేకుండా చేస్తామని, పేదలు లేని భారత్‌ను ఏర్పాటు చేయడానికి ఈ బడ్జెట్ దోహదపడుతుందని ఘనంగా ప్రకటించారు. ఈ బడ్జెట్‌లో దారిద్ర్య నిర్మూలనకు ఉపయోగపడే పథకాలతో పాటు, ఉత్పత్తి రంగానికి దోహదపడే కేటాయింపులు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి రావాల్సిన వాటాను గణనీయంగా తగ్గించారు. గత సంవత్సరం రాష్ట్రాల నుండి వచ్చే పన్నుల్లో కేంద్రం 42శాతం తిరిగి రాష్ట్రాలకు ఇవ్వగా, గత సంవత్సరం నుండి 41 శాతానికి తగ్గించింది. తెలంగాణకు 2.133 శాతం మాత్రమే తిరిగి వస్తున్నది. అవికూడా సకాలంలో ఇవ్వడం లేదు. 15వ ఫైనాన్స్ కమిషన్ కేటాయించిన ప్రకృతివైపరీత్యాల పరిహారం, స్థానిక సంస్థల నిధులు, మున్సిపాలిటీలకు ఇచ్చే నిధులు, ఉన్నత విద్య, ఆరోగ్యం తదితర రంగాలకు కేంద్రం నుండి రావాల్సిన నిధుల్లో రాష్ట్రానికి కోత పెట్టారని తెలిపారు. రాష్ట్రంలో సాగునీటి వనరులకు నిధులు ఇవ్వాలని కోరినప్పటికీ కేంద్ర ప్రభుత్వం నిరాకరిస్తున్నది. పైగా రాష్ట్ర నదులపై కేంద్రం బోర్డులు వేసి తన ఆధీనంలోకి తీసుకున్నది. ప్రస్తుతం నిర్మాణాలు ఆగిపోయాయి. రాష్ట్రానికి మంజూరు చేసిన రైల్వేలైన్లకు నిధుల కేటాయింపు తగ్గింది. దశాబ్దాల తరబడి మంజూరైన కొన్ని పనులు పెండింగ్‌లోనే వుండిపోయాయి. కేంద్రం రాష్ట్రంపై కక్షపూరిత వైఖరితో వ్యవహరిస్తున్నట్లు ఈ బడ్జెట్‌లో స్పష్టమైంది. ఈ బడ్జెట్‌లో రు.10,79,971 కోట్లు (24శాతం) వడ్డీలకిందనే చెల్లిస్తున్నారు. స్వదేశీ, విదేశీ అప్పులు కలిసి రు.137లక్షల కోట్లకు చేరుకున్నట్లు ఎకనమిక్ సర్వే తెలుపుతున్నది. 2025నాటికి 5ట్రిలియన్ డాలర్ల దేశ స్థూల ఉత్పత్తిని సాధిస్తామని ప్రధాని మోడీ అనేకసార్లు ప్రకటించారు. రానున్న రెండేళ్లలో రెట్టింపు స్థూల ఉత్పత్తి పెరుగుతుందా? ఈ యేడాది దేశ వృద్ధిరేటు 7శాతం ఉన్నట్టు చెపుతూనే 2023-24లో 6.5శాతానికి తగ్గుతుందని ఆర్థికమంత్రి చెప్పారు. ఈ స్థితిలో దేశాభివృద్ధి ఎలా సాధ్యం అవుతుంది? ఉపాధిహామి పథకానికి 2022-23లో 89,400 కోట్లు కేటాయించగా, ఈ బడ్జెట్‌లో 2023-24కు 60,000 కోట్లకే పరిమితం చేసారు. అలాగే ఆహార సబ్సిడీని గత సంవత్సరంపై 50శాతం తగ్గించారు. గ్యాస్‌పై సబ్సిడీని తగ్గించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు నరసింహ, కొల్లాపూర్ మండల కార్యదర్శి బి శివ వర్మ, మండల నాయ కులు బాలపీరు, సలీం, ముంతాజ్ అలీ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో ఎస్జిటిల పదోన్నతులకు సర్వీస్ వెరిఫికేషన్ : డీఈఓ

నవతెలంగాణ- కందనూలు



నాగర్ కర్నూలు పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఎస్జిటి ఉపాధ్యాయుల పదోన్నతులకు సంబంధించిన ధ్రువపత్రాల పరిశీలన గురువారం ప్రారంభమైంది. డీఈఓ డాక్టర్ యం.గోవిందరాజులు సర్టిఫికెట్లను పరిశీలించారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమైన పరిశీలన సాయంత్రం వరకు కొనసాగింది. గణితం, ఫిజిక్స్, జీవశాస్త్రం సబ్జెక్టుల వారిగా పదోన్నతులు పొందను ఎస్జీటీల ధ్రువపత్రాల పరిశీలన గురువారం గురువారంతో ముగిసింది. సాంఘీక శాస్త్రం, ఇంగ్లిష్ ,యల్.యఫ్.యల్ విభాగాల్లో పదోన్నతి పొందేందే ఎస్జీటీల సర్వీస్ వెరిఫికేషన్ శుక్రవారం నిర్వహించనున్నట్లు డిఈవో తెలిపారు. లోకల్ బాడీ ప్రభుత్వ విభాగాల్లో దాదాపుగా 195 మందికి పదోన్నతి అవకాశం ఉండగా, ఒకటి నిష్పత్తి మూడు ప్రకారం సర్టిఫికెట్ల పరిశీలనకు సుమారు 901 మంది ఎస్‌జిటి ఉపాధ్యాయులు రెండు రోజుల సర్టిఫికెట్ల పరిశీలనకు హాజరుకానున్నట్లు డీఈఓ తెలిపారు. కాగా, టీచర్ల బదిలీలకు సంబంధించి జిల్లాలో ఖాళీలు, మరియు స్కూల్ అసిస్టెంట్ పదోన్నతులతో ఏర్పడే ఖాళీల ప్రకారం సబ్జెక్టుల వారీగా పదోన్నతుల నిష్పత్తి ప్రకారం పదోన్నతులు కల్పించనున్నట్లు ఆయన వెల్లడిం చారు. అర్హులైన ఉపాధ్యాయులకే పదోన్నతులు ఇచ్చేలా వెరిఫికేషన్ చేస్తున్నందుకు పిఆర్టియు టీఎస్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ జిల్లా విద్యాశాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఎసి రాజశేఖర్ రావు, ప్రధానోపాధ్యాయులు వరలక్ష్మి రాజేశ్వర్ రెడ్డి, కార్యాలయ సిబ్బంది రవి యాదవ్, కృష్ణారెడ్డి, ప్రసాద్ గౌడ్, వెంకటేశ్వర శెట్టి వెంకట్, సునీల్, సాయి, విశ్వనాథ్, కృష్ణా, ఉపాధ్యాయుల వెరిఫికేషన్ ప్రక్రియలో పాల్గొన్నారు..

ఆర్ ప్రవీణ్ కుమార్ కు గువ్వల క్షమాపణ చెప్పాలి : బీఎస్పీ



అచ్చంపేట : ఆర్ ప్రవీణ్ కుమార్ కు గువ్వల క్షమాపణ చెప్పాలని బీఎస్పీ బహుజన సమాజ్ పార్టీ నాయ కులు రామచంద్రం, కొయ్యల శ్రీనివాసులు అన్నారు. గురువారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఎమ్మెల్యే గువ్వల బాలరాజు దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పై అనుచిత వాక్యాలు చేసిన గువ్వల బాలరాజు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం మెడికల్ కళాశాల నిర్మాణానికి దళితుల భూములు ఆక్రమించుకుంటే..నోరు తెరవలెదన్నారు. అచ్చం పేటకు మంజురు అయిన రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల జడ్చర్లకు తరలి వెళ్ళినప్పుడు నోరు ఎందుకు లేవలేదని ప్రశ్నించారు. నియోజకవర్గంలో వైద్య మందకా స్వర్ణనే గర్భిణీ మహిళా చనిపోయి నప్పుడు గువ్వల నోరు ఎక్కడపొయిందని ప్రశ్నిం చారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తన జీవితాన్ని బహుజన జనం కోసం త్యాగం చేశాడన్నారు. కోటి మంది విద్యార్థి గుండెల్లో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్థానం సంపాధించాడని గుర్తుచేశారు. అలాంటి గౌరవ ప్రదమైన వ్యక్తిని, వ్యక్తి పైన అనుచిత వాక్యాలు చేయడం సిగ్గుచేటన్నారు. ధర్నా చేస్తున్న బీఎస్పీ నాయకులను పోలిసులు అరెస్ట్ చేశారు. స్టేషన్ తరలిస్తున్న సందర్భంలో బీఎస్పీ నాయకులు కార్యకర్తలకు పోలీసులకు మధ్య తీవ్ర వాగ్వివాదం జరిగింది..ఈ కార్యక్రమంలో అచ్చంపేట ఇన్‌చార్జ్ నాగార్జున, నాయకులు అంతటి నాగన్న ఉన్నారు.

అమ్మకానికి దళిత బంధు కార్లు, ట్రాక్టర్లు

నవతెలంగాణ- కల్వకుర్తి



రాష్ట్ర ప్రభుత్వం ఎంతో గొప్ప ఆశయంతో ప్రవేశపెట్టిన దళిత బంధు పథకం కొంతమంది స్వార్థపరుల పాలిట కల్పవృక్షంగా మారింది. తమ పలుకుబడి ఉపయోగించుకొని దళిత పథకంలో కార్లు ట్రాక్టర్లు పొందిన అధికార పార్టీకి చెందిన కొంతమంది నాయకులు మూడు నెలలు తిరగకముందే వాటిని బహిరంగ మార్కెట్లో గుట్టు చప్పుడు కాకుండా అమ్మకానికి పెడుతున్నారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ఈ తంతు కొన సాగుతుంది. రాష్ట్రంలోనే అచ్చంపేట నియోజక వర్గంలోని చారకొండ మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసి మండలంలోని ప్రతి గ్రామంలో ఐదు నుంచి పదిమంది లబ్ధిదారులకు దళిత పథకంలో భాగంగా ఒక్కొక్కరికి 10 లక్షల రూపాయల విలువ చేసే కారు లేదంటే ట్రాక్టర్ మంజూరు చేశారు. కొంతమంది వ్యాపారాలు చేసుకుంటుండగా కారు ట్రాక్టర్లు పొందిన వారు మాత్రం ఎక్కువ శాతం అమ్మకానికి పెడుతున్నట్లు విమర్శలు ఉన్నాయి. కల్వకుర్తి మండలంలో సైతం కొంతమంది లబ్ధిదారులు దళిత బంధు పథకంలో మంజూరు అయినా కార్లు ట్రాక్టర్లు అమ్ముకున్నట్లు సమాచారం. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

-తక్కువ ధరకు కార్లు

ట్రాక్టర్లు అమ్ముకుంటున్న లబ్ధిదారులు

దళిత బంధు పథకంలో భాగంగా మంజూరు అయిన కార్లు, ట్రాక్టర్ కొంతమంది లబ్ధిదారులు తక్కువ ధరకే అమ్ముకుంటున్నట్లు సమాచారం. 10 లక్షల విలువ చేసే కారు కేవలం ఆరు నుంచి ఏడు లక్షలకు విక్రయిస్తున్నట్లు సమాచారం. గుట్టు చప్పుడు కాకుండా ఇద్దరి మధ్య అగ్రిమెంట్ చేసుకుని ఈ వ్యవహారం నడిపిస్తున్నారు విమర్శలు ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి నిజమైన లబ్ధిదారులకు ఈ పథకం వర్తింపజేసి ఉపాధి పొందే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

' రజకులకు అసెంబ్లీలో ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి '

నవతెలంగాణ -వంగూరు

వంగూరు మండలంలోని దిండి చింతపల్లి గ్రామంలో తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం నూతన కమిటీ ఎన్నుకున్నారు. రజక వృత్తిదారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అంకు సురేందర్ మేకల కృష్ణయ్య మాట్లాడుతూ జరగబోయే అసెంబ్లీ బడ్జెట్లో వెయ్యి కోట్ల నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. అనంతరం రజక సంఘం జిల్లా క్యాలెండరును ఆవిష్కరించారు.అనంతరం కమిటీ ఎన్నుకున్నారు నూతన గ్రామ అధ్యక్షునిగా కేతపల్లి సాయి ప్రధాన కార్యదర్శిగా కేతేపల్లి వెంకటయ్య నరేష్ ఉపాధ్యక్షుడిగా కేతేపల్లి రవి సైదులు భాస్కర్ బక్కయ్య మహిళా అధ్యక్షురాలిగా కేతేపల్లి కలమ్మ పార్వతమ్మ కవిత నిర్మలమ్మ గౌరవ సలహాదారులుగా కేతేపల్లి రాములు, లక్ష్మయ్య బాబు కోశాధికారిగా కేతపల్లి కృష్ణయ్య, జానయ్య, జంగయ్య సోషల్ మీడియా ఇంచార్జిగా కేతేపల్లి శివ అంజి, ఏకగ్రీవంగా కమిటీని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో గ్రామ రజక సంఘం మహిళలు యువకులు పాల్గొన్నారు.

గద్వాల మాచర్ల రైల్వే లైన్ కు మోక్షం లేదు.

నవతెలంగాణ- కందనూలు

బీసీలకు సంబంధించిన కేటాయింపులు కేంద్ర బడ్జెట్ లో తక్కువగా ఉన్నాయి. సామాజిక న్యాయ మంత్రిత్వ శాఖకు కేటాయింపులు చేయడం వల్ల జనాభాలో 60 శాతం ఉన్న బీసీలకు న్యాయం జరగడం లేదన్నారు. బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసి లక్ష కోట్ల బడ్జెట్ ను కేటాయించాలని. అలాగే పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించాలని నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో బీసీ పొలిటికల్ జేఏసీ నాగర్ కర్నూల్ జిల్లా కన్వీనర్ డి.అరవింద్ చారి ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే గద్వాల మాచర్ల రైల్వే లైన్ కు మోక్షం లేదన్నారు.

బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థికసాయం..

నవతెలంగాణ - ఊరుకొండ

ఊరుకొండ మండలంలోని ఇప్పపహాడ్ గ్రామంలో కొమ్మగోని సునీత(50) గురువారం అనారోగ్యంతో చనిపోయారు. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్, దేవాలయ కమిటీ మాజీ చైర్మన్ బెక్కేరి రాజశేఖర్ రెడ్డి 5వేల రూపాయలు, నాగర్ కర్నూల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ ముచ్చర్ల జనార్దన్ రెడ్డి 5వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు.ఆర్థిక సాయం చేసినందుకు బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.కార్యక్రమంలో గ్రామ పెద్దలు బాల స్వామి, వార్డు మెంబర్లు సుందర్ రెడ్డి, లక్ష్మమ్మబుచ్చయ్య, టి.శేఖర్ రెడ్డి, మైసయ్య,కె.నాగరాజు ఉన్నారు.

సీఎంఆర్ఎఫ్ పథకం నిరుపేదలకు వరం

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం లాంటిదని మరికల్ ఉప సర్పంచ్ బొల్లె జగన్ అన్నారు. గురువారం కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ఆదేశాల మేరకు మరికల్ గ్రామానికి చెందిన మనెమోని మల్లేష్ కు సీఎంఆర్ఎఫ్ పథకం కింద మంజూరు అయిన 28,000 చెక్కును మరికల్ ఉప సర్పంచ్ బొల్లె జగన్ అందజేశారు.ఈ సందర్భంగా మరికల్ ఉపసర్పంచ్ బొల్లె జగన్ మాట్లాడుతూ ఆపద సమయాల్లో వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం సహాయనిధి ఆపద్బంధు లాగా ఆదుకుంటుందని, ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలను ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.,బాధితులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ఎండి నిరంజన్ , వార్డు మెంబర్ మనె మోని శేఖర్ , బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మారెడు యాదగిరి, గ్రామ బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు పల్లపు లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పథకానికి బడ్జెట్ కొత : కేవీపీఎస్

నవతెలంగాణ - పెంట్ల వెల్లి



మండల కేంద్రంలో కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ ను నిరసిస్తూ కేవీపీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో పై బస్టాండ్ దగ్గర బడ్జెట్ పాత్రలు దహనం చేశారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు హనుమంతు మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ పనికి బడ్జెట్లో తక్కువ కేటాయింపులు చేసిందని మండిపడ్డారు. పేదలు ఎక్కువగా ఎస్సీ, ఎస్టీ, బీసీలు ఈ ఉపాధి హామీ పనిని చేస్తారని కరోనా తర్వాత పట్టణాల నుంచి గ్రామాలకు దాదాపు 20 లక్షల మంది తిరిగి వచ్చారని గ్రామాల్లో వీరందరికీ పని కావాలంటే ఉపాధి హామీ ద్వారా ఉపాధి పొందుతున్నారని తెలిపారు. అట్లాంటి ఉపాధి హామీ పనిని నిర్వీర్యం చేసే విధంగా బడ్జెట్లో 60 వేల కోట్లు కేటాయింపులు చేయడం అన్యాయమని దుర్మార్గమని కేంద్ర ప్రభుత్వం పై మండిపడ్డారు. గతంలో 96 వేల కోట్లు ఉన్నటువంటి బడ్జెట్, 2021, 22 సంవత్సరంలో 80,000 కోట్లు, 2023, 24 సంవత్సరానికి 60 వేల కోట్లు కేటాయించడం దుర్మార్గమని అన్నారు. ఈ ప్రభుత్వం ధనవంతుల ప్రభుత్వా మనీన కార్పొరేట్లకు దోచిపెడుతున్నటువంటి ప్రభుత్వమని అన్నారు, ప్రజలకు అన్ని రకాల వస్తువుల పై పన్ను లు వేస్తూ బారాలు మోపుతూ పేద ప్రజల నడ్డి విరుస్తుందన్నారు. సబ్ ప్లాన్ నిధులు కేటాయింపులు తక్కువగా చేశారని విద్య వైద్యం నికి నామమాత్ర కేటాయింపులు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డి ఈశ్వర్, కల్లుగీత కార్మిక సంఘం నాయకులు ఎల్ల గౌడ్, ఐద్వా నాయకురాలు వసంత, బాలరాజు,కేవీపీఎస్ నాయకులు రాముడు, కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఆశాలకు ఫిక్స్డ్ వేతనం రూ. 26 వేలివ్వాలి: సీఐటీయూ



పెంట్లవెల్లిలో..



తాడూర్‌లో..

నవతెలంగణ- పెంట్లవెల్లి

మండలం ఆశా కార్యకర్తల కు పిక్స్ వేతనం ఇవ్వాలని గురువారం సీఐటీయూ ఆధ్యర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు ఆశాకార్యకర్తలు ధర్నా నిర్వహించారు. అనంతరం మండల వైద్యుడు డాక్టర్ చంద్రశేఖర్‌కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వర్ మాట్లాడుతూ ఆశ వర్కర్లకు ఆంధ్రాలో ఇస్తున్నట్లు ఫిక్స్ వేతనం పదివేల రూపాయలు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు శ్రీదేవి, శివ లీల, గౌరమ్మ, ఒకలా దేవి, లక్ష్మి, సుమలత, విజయలక్ష్మి, వరలక్ష్మి, గీత, సుజాత, నిర్మల, శారద, సరస్వతి, ప్రభావతి, మంజుల,బిమమ్మ, మమత పాల్గొన్నారు.



బిజినేపల్లిలో..

తాడూర్ : ఆశా కార్యకర్తలకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని తాడుర్ మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దగ్గర ధర్నా నిర్వహించారు. అనంతరం మెడికల్ సంతోష్ అభిరామ్ కు వినతి పత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఫిబ్రవరి మూడు నుంచి అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నాయి ఈ అసెంబ్లీ సమా వేశాల్లో ఆశా కార్యకర్తల గురించి చర్చచేసి వారికి కనీస వేతనం 26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ కార్యకర్తలు సుజాత, పద్మజ, పుష్ప ఇంద్ర, అనసూయ, మంగ జంగమ్మ, రాము లమ్మ ,వెంకటేశ్వరమ్మ,రాణి తదితరులు పాల్గొన్నారు.

బిజినేపల్లి : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో పాలెం మరియు బిజినాపల్లి మండల కేంద్రంలో. సిఐటియు ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దగ్గర ధర్నా నిర్వహించారు. అనంతరం మెడికల్ ఆఫీసర్లకు శివకుమార్ ఆలోచన కు వినతి పత్రం ఇచ్చారు. సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఫిబ్రవరి మూడు నుంచి అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నాయి ఈ అసెంబ్లీ సమావేశాల్లో ఆశా కార్యకర్తల సమస్యలపై చర్చచేసి వారికి కనీస వేతనం 26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నమ్మ శశికళ వరలక్ష్మి జయమ్మ, పార్వతి, విజయనిలా, షమీం, శ్రీదేవి, విజయ, కృష్ణవేణి, భాగ్య కల్పన పాల్గొన్నారు.

వంగూరు : 18 సంవత్సరాలుగా గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవలు అందిస్తున్న ఆశా వర్కర్లకు కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని సిఐటియు జిల్లా నాయకులు బండపల్లి శివరాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన గురువారం వంగూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు ధర్నా చేసి నోడల్ ఆఫీసర్ రాణి కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తపిలుపులో భాగంగా మండల కేంద్రంలో ధర్నా నిర్వహించడం జరిగింది కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆశా వర్కర్లతో వ్యక్తి చాకిరి చేయించుకుంటున్నారని విమర్శించారు. కార్యక్రమంలోఆశా వర్కర్ల సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు సల్వాది చంద్రకళ ఉమాదేవి సూర్య కళ పద్మలక్ష్మమ్మ పద్మ పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి : తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న 26 వేల మంది ఆశా వర్కర్లకు పనికి తగ్గ వేతనం 26000 ఇవ్వాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎం దశరథ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ విజయకుమార్ కు అదే విధంగా వెన్న చర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రాజశేఖర్ కు సిఐటియు సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎం దశరథం, ఆశా వర్కర్ల యూనియన్ అధ్యక్షురాలు కళావతి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎం దశరథం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆశ వర్కర్లను కార్మికులుగా గుర్తించాలన్నారు.కార్యక్రమంలో ఆశా వర్కర్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కళావతి, ఉపాధ్యక్షురాలు రాణి, ఆశా వర్కర్ల కార్యదర్శి భాగ్యమ్మ ఆశా వర్కర్లు కరుణ, నీలమ్మ ,రేణుక ,మల్లీశ్వరి ,కృష్ణవేణి, నిరంజన మ్మ ,రేవతి ,సుకన్య ,అలివేల, సుమలత,బాలీశ్వరమ్మ ,తిరుపతమ్మ పాల్గొన్నారు.



వంగూరులో..

లయన్స్ క్లబ్ ఆఫ్ కల్వకుర్తి ఆధ్వర్యంలో అన్నదానం

నవతెలంగాణ- కల్వకుర్తి టౌన్

లయన్స్ క్లబ్ ఆఫ్ కల్వకుర్తి ఆధ్వర్యంలో గురువారం కల్వకుర్తి ఆర్టీసి బస్టాండ్ ఆవరణలో నాయకులు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు రామకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ మనుగడల గొప్ప దానం ఏదైనా ఉందంటే అది అన్నదానమేనని అన్నారు. దాదాపు 300 మందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు కలిమిచేర్ల రమేష్, ప్రధాన కార్యదర్శి చిగుళ్లపల్లి శ్రీధర్, జాయింట్ సెక్రెటరీ మిరియాల శ్రీనివాస్ రెడ్డి, కమిటీ చైర్మన్ గుబ్బ కిషన్, సభ్యులు శ్రీనివాస్, గోవింద్, శ్రీనివాసులు, గోవిందు కృష్ణయ్య, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం : ఎమ్మెల్యే అబ్రహం

నవ తెలంగాణ - ఉండేవల్లి



అలంపూర్ నియోజకవర్గాన్ని ఇంకా ఎంతో అభివృద్ధి చేయాల్సి ఉన్నదని ఎమ్మెల్యే అబ్రహం అన్నారు. గురువారం ఉండవెల్లి మండల కేంద్రంలో మన ఊరు మన బడి పాటు సీసీ రోడ్లు కమ్యూనిటీ హాల్ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏబూడిద నుంచి మారుమనగల వరకు కోటి 80 లక్షల లక్షలతో అభివృద్ధి పనులకు మంజూరు చేసినట్లు తెలిపారు. అల్లంపూర్ నియోజకవర్గం డిగ్రీ కాలేజ్ తీసుకొచ్చినట్లు ప్రజల ఆరోగ్యం కోసం వంద పడకల ఆసుపత్రి తదితర అభివృద్ధి కార్యక్రమాలు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు అజయ్. ఎంపీపీ బీసమ్మ వైస్ ఎంపీపీ దేవన్న ఎంపీడీవో అంజిరెడ్డి తాసిల్దార్ వీరభద్రప్ప మండల విద్యాధికారి శివప్రసాద్ పంచాయతీరాజ్ డి ఏ అబ్దుల్ భాష పి ఆర్ ఏ ఈ నరేంద్ర స్థానిక ఎంపిటిసిలు స్థానిక సర్పంచ్ సురేఖ ఆయా గ్రామాల్లోని సర్పంచులు బి.ఆర్.ఎస్ మండల అధ్యక్షులు రమణ. బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకి వినతి

నవతెలంగాణ - ఉండవల్లి



ఉపాధ్యాయ బదిలీల్లో వ్యాయామ ఉపాధ్యాయులు అప్ గ్రేడింగ్ ఇచ్చి పదోన్నతులు బదిలీలు కల్పించాలని డిమాండ్ చేస్తూ.. అల్లంపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే అబ్రహంకి వినతి పత్రాన్ని అందజేశారు. గురువారం మండల కేంద్రంలో జరుగు అభివృద్ధి పనుల్లో శంకుస్థాపనను ప్రారంభోత్సవంలో కార్యక్రమంలో వాయమ ఉపాధ్యాయులు గ్రామ సేవకులు స్థానికులు పలు సమస్యలు తెలిపారు. మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక పాఠశాల హరిజనవాడ. ప్రతినికొన్నతో పాఠశాల రూ.30 లక్షలతో సీసీ రోడ్లు కమ్యూనిటీ హాల్ వంటి పనులు కొనసాగించేందుకు శంకుస్థాపన చేశారు. మండలంలోని వాయమ ఉపాధ్యాయులు గ్రామ సహాయకులు సీఐటీయూ నాయకులు వెంకటేశ్వర్లు కేవీపీఎస్ ఆధ్వర్యంలో సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు. ప్రభుత్వంతో మాట్లాడి తమ సమస్యలను పరిశీలించాలని కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి భరత్ కుమార్ , సుమలత , మంజుల , వెంకటేశ్వర్లు తదితరులు గ్రామ సహాయకుల ఆధ్వర్యంలో వెంకటేశ్వర్లు రాముడు శీను పాల్గొన్నారు.

దాతృత్వం చాటుకున్న సీజేఆర్

నవతెలంగాణ- కోడేరు.



కొల్లాపూర్ టీపీసీసీ సభ్యులు చింతలపల్లి జగదీశ్వర్ రావు తన దాతృత్వాన్ని చాటుకున్నారు. కోడేర్ మండలంలోని సింగాయిపల్లికి చెందిన కుందేళ్ళ మల్లేష్ యాదవ్ ఇటీవల మృతి చెందారు. అప్పట్లో వారి కుటుంబాన్ని పరామర్శించిన జగదీశ్వర్‌రావు వారిద్దరి పిల్లల చదువు బాధ్యతలు తీసుకుంటానని మాటిచ్చారు. గురువారం ఇచ్చిన మాట ప్రకారం వారి పిల్లలు చదువుతున్న గోపాల్ పేట లోని బ్రైనీ టాయ్స్ పాఠశాలకు కోడేర్ మండల కాంగ్రెస్ నాయకులతో ఫీజులు పంపించారు. వారి చదువులు పూర్తయ్యేంతవరకు తానే ఖర్చులు భరిస్తానన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కోడేరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శాంతయ్య , కోడేరు మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వీరపాగ కిరణ్ కుమార్ ,కోడేరు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎల్లారెడ్డి ,కోడేరు మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు పసుపుల నాగేంద్రం తదితరులు పాల్గొన్నారు.

పనుల్లో వేగం పెంచాలి : డీఆర్డీఓ

ఊట్కూర్ : నర్సరీ పనుల్లో వేగం పెంచాలని నారాయణపేట జిల్లా డీఆర్డీఓ గోపాల్ నాయక్ అన్నారు. గురువారం మండలంలోని అమీన్పూర్ పగిడిమరి గ్రామాల్లోని నర్స రీలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా నర్సరీలో ఎన్ని మొక్కలు ఉన్నాయి వాటి పరిస్థితి ఎలా ఉన్నాయి తదితర వాటిని పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. మొక్కలు మొలువని వాటిలో కొత్త మొక్కలు పెంచాలని నర్సరీ నిర్వాహకులకు సూచించారు కార్యక్రమంలో ఈసీ శ్రీనివాస్ తోపాటు నర్సరీ నిర్వాహకులు ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.



హార్డ్ కాపీలు సమర్పించాలి : డీఈవో

కందనూలు : సవరణలు చేసుకున్న ఉపాధ్యాయులు తప్పనిసరిగా తమ మండల విద్యాధికారులకు హార్డ్ కాపీలను సమర్పించాలని డీఈఓ గోవిందరాజులు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నాగర్ కర్నూల్ జిల్లాలో ఈ నెల ఒకటో తేదీ వరకు ఉపాధ్యాయుల బదిలీల కోసం ఆన్లైన్ దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులు, తమ దరఖాస్తుల్లో సవరణల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఆన్లైన్లో సవరణలు చేసుకునే అవకాశం కల్పించిందని తెలిపారు. దరఖాస్తుల్లో ఏ ఏ అంశాల్లో సవరణలు చేసుకున్నారో పూర్తి హార్డ్ కాపీలను మండల విద్యాధికారులకు సమర్పించాలని, ఎవరైనా ఉపాధ్యాయులు కాపీలను మండల విద్యాధికారులకు సమర్పించనిచో, తప్పులు సవరణ చేసుకొని లబ్ధి పొందితే అట్టి వారిపై విధుల నుంచి సస్పెండ్ చేస్తామని డీఈవో హెచ్చరించారు.

వీఆర్ఏల మండల కమిటీ ఎన్నిక

పెంట్ల వెల్లి : వీఆర్ఏల మండల కమిటీ ని ఏకగ్రీవంగా గురువారం ఎన్నుకున్నారు. చైర్మన్ ఎం వెంకటస్వామి పెంట్లవెల్లి, వైస్ చైర్మన్ ఆరు వెంకటేశ్ జట్ ప్రోల్, సెక్రెటరీ జనరల్ కురుమయ్య, ఎంకల్ గ్రామ కన్వీనర్ జ్ఞానేశ్వర్, కొండూరు గ్రామ కో కన్వీనర్ జి లక్ష్మి, పెంట్లవెల్లి కోశాధికారి కోటేశ్వరి, జట్ ప్రోల్ గౌరవ అధ్యక్షుడు సిబిటి ఈశ్వరయ్య , సింగవరం సలహాదారు లు ఆర్ అలివేలమ్మ గోపులాపురం, రైటర్ రమేష్ నాయుడు మంచాలకట్ట, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు, ఈ సందర్భంగా తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని తహసీల్దార్ దామోదర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో వీఆర్ఏలు స్వాములు పాల్గొన్నారు.

బడ్జెట్ కేటాయింపులో రైతులకు అన్యాయం

అలంపూర్ : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశ రైతాంగాన్ని మాయా మాటలతో ప్రలోభ పెడుతూ గత సంవత్సరం కన్నా తక్కువ బడ్జెట్‌ను కేటాయించిందని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జీకే ఈదన్న గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గత సంవత్సరం ఒక లక్ష 24 వేల కోట్ల రూపాయలు వ్యవసాయ రంగానికి ఇస్తే ఈ సంవత్సరం ఒక్క లక్ష 15 వేల ఐదు వందల పైచిలుకు కోట్ల రూపాయల బడ్జెట్ ను కేటాయించిందన్నారు. గత సంవత్సరం కన్నా పదివేల కోట్ల రూపాయలు తక్కువ బడ్జెట్ ను వ్యవసాయ రంగానికి కేటాయించిందన్నారు. దీనివల్ల రైతాంగానికి నష్టం తప్ప లాభం లేదని గిట్టుబాటు ధర కల్పించకుండా స్వామినాథన్ కమిషన్ చెప్పిన విధంగా సీటు ప్లస్ 50 అనే విధానాన్ని తప్పుదోవ పట్టిస్తూ రైతాంగాన్ని కేంద్రం మోసం చేస్తోందని, కనీస మద్దతు ధర చట్టాన్ని అమలు చేయకుండా నల్ల చట్టాలు రద్దు చేస్తున్నామని పార్లమెంటు సాక్షిగా ప్రవేశపెట్టి నేటికీ వాటిని రద్దు చేయడం లేదని విమర్శించారు. దీనిపై రైతు సోదరులు, మేధావులు, విద్యావేత్తలు, వ్యవసాయ రంగ నిపుణులు దేశ రైతాంగం అభివృద్ధి అయ్యేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై ఎక్కడికక్కడ నిరసనలు తెలియజేయాలని కోరారు.

ఘనంగా వాసవీమాత ద్వి దశాబ్ది ఉత్సవాలు

మల్దకల్ : మండల కేంద్రంలో వెలిసిన వాసవీ కన్యకాపరమేశ్వరి దేవాలయంలో ద్వి దశాబ్ది ఉత్సవాలు గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యాక్రమంలో జోషి రమేష్ ఆచారి,రవి, మధుసూదన చారి, శ్రవణ్ పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్సై శేఖర్ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు బాదామి శ్రీనివాసులు, మండల అధ్యక్షుడు నాగరాజు, వాసవి సమితి జిల్లా అధ్యక్షులు మనుసాని నాగరాజు, నరహరి వెంకటేష్, అశోక్ శెట్టి, రామకృష్ణ, సురేష్, ప్రవీణ్, వీరయ్య, నరేందర్,రాజు,, ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు, మహిళా ప్రతినిధులు పాల్గొన్నారు.

సారా తయారీ స్థావరాలపై దాడులు

- 30 లీటర్ల సారా, రెండు బైకులు సీజ్

నవ తెలంగాణ - పెంట్లవెల్లి

మండలంలోని యాంగపల్లి తండా గ్రామంలో ఆబ్కారీ ఎస్సై శంకర్ ఆధ్వర్యంలో సారా తయారీ స్థావరాలపై గురువారం తెల్లవారుజామున 5 గంటల ప్రాంతంలో దాడులు నిర్వహించారు. ఆబ్కారీ ఎస్ఐ తెల్పిన వివరాల ప్రకారం.. సారా తయారీ చేస్తున్నారని సమాచారం రావడంతో తెల్లవారు జామున యాంగపల్లి గ్రామంలో 30 లీటర్ల సారా ,రెండు ద్విచక్ర వాహనాలు పట్టు పడ్డాయని తెలిపారు. అనంతరం వాటిని సీజ్ చేశామని సారా తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసామని తెలిపారు, ఎవరైనా సారా తయారు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు, సారా అరికట్టేందుకు గ్రామాల్లో ప్రజలు తమకు సహకరించాలని కోరారు.

యాసంగి 'జోరు'

- సాగు పనుల్లో రైతులు బిజీబిజీ.
- జిల్లాలో 1.29,200 లక్షల ఎకరాల్లో పంటల సాగుకు అంచనా
- కలిసొస్తున్న వరి టెన్ టెన్,జేజీఎల్,కేఎన్ఎం రకాలు..

నారాయణపేట జిల్లాలో యాసంగి జోరుగా సాగుతోంది.సాగు పనుల్లో రైతులు బిజీబిజీగా ఉన్నారు.ఈ యాసంగిలో అత్యధికంగా వరి 1010,జేజీఎల్, కేఎన్ఎం రకాలు..(దొడ్డురకం) సాగు చేస్తున్నారు.ఇక దొడ్డురకం వరి సాగుకు 100 రోజులు కావడం,వరి ధాన్యానికి అధిక బరువు ఉండడం వల్ల లాభం కలుగుతుంది.దిగుబడైన వరిధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేయడంతో లాభసాటిగా మారింది. సన్నాలు పండించే రైతులు కూడా దొడ్డురకం వరిసాగువైపు మొగ్గుచూపుతున్నారు.గత నెల రోజుల నుండిరైతులు యాసంగి వరి సాగు పనుల్లో తలమునకలై ఉన్నారు.

నవతెలంగాణ- నర్వ

నారాయణపేట జిల్లాలోని మక్తల్, ఉట్కూర్, మాగనూర్, కృష్ణ, ధన్వాడ, మరికల్, నర్వ మండలంలోని రాయికోడ్, రాజుపల్లి, కల్వాల్, సీపూర్, జక్కన్నపల్లి,లక్కర్ దొడ్డి,కొత్తపల్లి,లంకాల్,రాంపూర్,యాంకి,పెద్ద కడ్మూర్, ఎల్లంపల్లి తదితర గ్రామాల్లో కాలువలు, చెరువులు, కుంటలు, బావులు, బోర్ల కింద వరినాట్ల పనులు జోరుగా సాగుతున్నాయి.సంగంబండ,భూత్పూర్,జూరాల రిజర్వాయర్లల కాలువలు రావడం,కాలువలు నీటితో చెరువులను నింపడంతో పాటు భూగర్భ నీటి మట్టం పెరగటం వలన బోర్లు,బావుల్లో నీరు పుష్కలంగా ఉన్నాయి.నీటి వనరులు అధికంగా ఉండడంతో వరి సాగు విస్తీర్ణం పెరిగింది.



జిల్లాలో పెరిగిన సాగు..

గతంతో పోలిస్తే ఈసారి యాసంగి సాగు పెరిగింది. జిల్లాలో ఇప్పటి వరకు 1,29,200 ఎకరాల్లో వరి నాట్లతో పాటు వివిధ పంటలు వేశారు. 1లక్ష 20 వేల ఎకరాల్లో వరి నాట్లు వేయగా దాదాపు 9 వేల 2 వందల ఎకరాలలో వేరుశనగ 8 వేలు,జొన్న 690, పెసర్లు 50,పొద్దుతిరుగుడు 80,మొక్కజొన్న 60,ఇతర చిరు ధాన్యాల పంటలు 50 ఎకరాల్లో వేసినట్లు వ్యవసాయశాఖ అధికారులు వెల్లడించారు.

జిల్లాలో 1,29,200 ఎకరాల్లో సాగు..

రోజురోజుకు వరి సాగు విస్తీర్ణం పెరుగుతోంది. జిల్లాలో 1,29,200 ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేయనున్నారు.గత యాసంగిలో తక్కువ ఎకరాల్లో వరిసాగవడంతో ఈ యాసంగిలో జిల్లాలో జనవరి చివరి నాటికి 1,20,000 ఎకరాల్లో వరి సాగు అవుతుంది.అంతే కాకుండా వేరుశనగ 8 వేలు,జొన్న 690, పెసర్లు 50,సన్ ఫ్లవర్ 80,మొక్కజొన్న 60,ఇతర చిరు ధాన్యాల పంటలు 50 ఎకరాల్లో సాగు చేయడం జరిగింది.

జాన్ సుధాకర్ ,జిల్లా వ్యవసాయాధికారి

పనుల పరిశీలన



నవ తెలంగాణ - ఉండవెల్లి.

మనపాడు మండల పరిధిలో జరుగుతున్న మన ఊరు మనబడి పనులను జోగులాంబ గద్వాల జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వ సహెూదను పరిశీలించారు. గురువారం మండలంలోని అమరవాయి గ్రామాన్ని సందర్శించి అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు. పనులు త్వరగా ముగించాలన్నారు. అనంతరం కొర్రపాడు గ్రామాన్ని సందర్శించి గ్రామంలోని బృహత పల్లె ప్రకృతి వనం కోసం ప్రభుత్వం మూడు ఎకరాల స్థలాన్ని పరిశీలించారు. అట్టి స్థలాన్ని ప్రకృతి వనానికి అనుకూలంగా తయారు చేసుకునేందుకు అధికారులు శ్రద్ధ వహించాలని కోరారు. హరితహారం కింద నాటిన మొక్కలు సంరక్షించాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి హేమలత ఉపాధి సిబ్బంది ప్రజాప్రనిధులు స్థానికులు పాల్గొన్నారు.

పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

నవ తెలంగాణ - అలంపూర్

సీఐటీయూ, కేవీపీఎస్ ప్రజా సంఘాల అధ్వర్యంలో గురువారం అలంపూర్ పట్టణంలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి బీ.నరసింహ మాట్లాడుతూ ఇండ్లు లేని వారికి ఇండ్ల స్థలాలు కేటాయించాలన్నారు. ప్రభుత్వం ఇచ్చే 3 లక్షలను 5 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. అలంపూర్ మండల కేంద్రంలో ఒకే ఇంట్లో రెండు మూడు కుటుంబాలు ఇరుక్కు గదుల్లో జీవిస్తున్నారని వారికి వెంటనే ప్రభుత్వ స్థలాలు ఇవ్వాలని అన్నారు. డబుల్ బెడ్రూం ఇండ్లు నిర్మాణం కొరకు ప్రభుత్వం ఇస్తానని ప్రకటించిన రూ. 3లక్షలు సరిపోవని అన్నారు. సర్వ నిర్వహించి వార్డుల వారీగా దరఖాస్తులు తీసుకొని శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద నిర్వహించే ధర్నాకు హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో కేవీపీఎస్ పట్టణ కార్యదర్శి అయ్యప్ప, గంగన్న, సుకుర్, ఖలీల్, శాలిమియ్య తదితరులు పాల్గొన్నారు.



కంటివెలుగు శిబిరాన్ని ఎమ్మెల్యే పరిశీలన

నవ తెలంగాణ - నారాయణపేట టౌన్

తెలంగాణ రాష్ట్రంలో ఏ ఒక్కరూ కంటి సమస్యతో బాధపడకూడదనే ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కంటి వెలుగు రెండో విడత కార్యక్రమాన్ని చేపట్టినట్లు స్థానిక ఎమ్మెల్యే ఎస్ ఆర్‌రెడ్డి అన్నారు. గురువారం పేట పట్టణంలోని బాహర్ పేట వీధి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే, కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 18 సంవత్సరాలు పైబడిన



ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకోవాలని, అవసరమైన వారికి కంటి అద్దాలు ఇక్కడే అందిస్తున్నట్లు తెలిపారు. దూరపు చూపు ఉన్నవారికి అద్దాలను ఆన్లైన్లో నమోదు చేసుకుని 15 రోజులలో సంబంధిత వ్యక్తికి అందిస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే దగ్గరుండి కంటి పరీక్షలు చేయించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 24 కంటి వైద్య బృందాలు షెడ్యూల్ ప్రకారం శిక్షణ శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్, మున్సిపల్ చైర్ పర్సన్ జి. అనసూయ, మున్సిపల్ కమిషనర్ సునీత, వార్డ్ నం. 12 కౌన్సిలర్ వరలక్ష్మి కథలప్ప, వివిధ వార్డ్ కౌన్సిలర్లు, బిఆర్ఎస్ నాయకులు, గుండుమాల్ సురేందర్ రెడ్డి, జి.వినోద్, ఏ. బాలప్ప అడ్వకేట్, వీధి ప్రజలు పాల్గొన్నారు.

కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

నవతెలంగాణ -నారాయణపేట టౌన్

కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు నడుస్తున్నాయని పేట కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. జిల్లా కేంద్రంలోని పళ్ళ వీధి పరిమళాపురంలో గురువారం కలెక్టర్ కోయ శ్రీహర్ష స్థానిక శాసనసభ్యులు ఎస్. రాజేందర్ రెడ్డి తో కలిసి మన ఊరు మన బడి పాఠశాలను ప్రారంభించారు. సరస్వతి చిత్రపటానికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని ప్రభుత్వ పాఠశాలలో అన్ని సౌకర్యాలు కల్పించిందని అన్నారు. నాణ్యమైన విద్యను అందించేందుకు మన ఊరు మనబడి కార్యక్రమాన్ని చేపట్టిందని అన్నారు. పేట జిల్లాలో మొత్తం 520 పాఠశాలలు ఉంటే అందులో తొలి విడతగా 174 పాఠశాలలను విద్యార్థుల ఉపస్థితి ఆధారంగా ఎంచుకొని 174 పాఠశాలల్లో అదనపు గదులు మరమ్మత్తులు కిచెన్ సెడ్ మరుగుదొడ్లు త్రాగునీరు గ్రీన్ బోర్డ్ బెంచీల వంటి సకల సదుపాయాలతో కార్పొరేట్ పాఠశాలలకు మంచి సౌకర్యాలు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తుందని కలెక్టర్ అన్నారు. ఎమ్మెల్యే ఎస్. రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాలలకు మరమ్మత్తులు చేసి పెయింటింగ్ నాణ్యమైన బెంచీలు గ్రీన్ బోర్డు విద్యార్థులకు త్రాగునీరు మరుగుదొడ్లు వంటి అన్ని సౌకర్యాలు కల్పించి నేడు పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు మించిన స్థాయిలో తీర్చిదిద్దడం జరిగిందని అన్నారు. మొదటి విడతలో 174 పాఠశాలలకు సకల సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. గొల్ల కురుమలు గొంగళితో ఎమ్మెల్యేను సన్మానించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాయాంక్ మిట్టల్, మున్సిపల్ చైర్ పర్సన్ జి. అనసూయ, మున్సిపల్ కమిషనర్ సునీత, మున్సిపల్ వైస్ చైర్మన్ హరి నారాయణ బట్టడ్, డీఈవో లియాకత్ అలీ, వార్డు కౌన్సిలర్ మేఘ, వార్డ్ నెంబర్ 12 కౌన్సిలర్ వరలక్ష్మి కథలప్ప, మరియు ఇతర మున్సిపల్ కౌన్సిలర్లు ,ఎస్ఎంసి చైర్మన్ వెంకటయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు, బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు విజయ సాగర్, ప్రతాపరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

'ఆశ వర్కర్ ల సమస్యలు పరిష్కరించాలి'

నవతెలంగణ - ధరూర్

ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం పదివేలు ఇవ్వాలని డీఎంహెచ్ఓ కార్యాలయం ముందు ధర్నా ఆశ వర్కర్ల యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా తెలంగాణ ప్రభుత్వం గతంలో ఆశ వర్కర్లకు ఇచ్చిన హామీల అమలుతోపాటు ఆంధ్రప్రదేశ్ లో ఇస్తున్నట్టు పదివేల రూపాయల ఫిక్స్ వేతనం ఇవ్వాలని వీటితోపాటు ఈఎస్ఐ పిఎఫ్ ప్రమాద ఆరోగ్య బీమా సౌకర్యాలు కల్పించి కనీస వేతనాలు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని డ్రెస్ సెలవన్స్ రికార్డ్స్ అందచేయాలని పెండింగ్లో ఉన్న ఏడు నెలల పిఆర్సి ఏరియాస్ ను తక్షణమే చెల్లించాలని వీటితో పాటు ఇతర సమస్యలు పరిష్కారం కోరుతూ వైద్య నోడల్ అధికారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆశ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు పద్మ జిల్లా నాయకులు కాంతమ్మ మాధవి సరస్వతి చెన్నమ్మ సరస్వతి జయమ్మ నాగ ప్రమీల నరసమ్మ పద్మ లక్ష్మీ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు

ఊట్కూర్ : నేటి నుండి జరిగే అసెంబ్లీ బడ్జెట్ సమావేశంలో ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని ఆశ యూనియన్ గౌరవ అధ్యక్షులు జి వెంకటరామిరెడ్డి గురువారం మండల కేంద్రమైన ఉట్కూరులోని పీహెచ్ సి ఆసుపత్రిలో వైద్య అధికారికి వివిధ డిమాండ్ల కూడిన వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశ వర్కర్ ల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు వేతనాలు పెంచాలని తదితర అంశాలపై ఆయన మాట్లాడారు ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ నారాయణ ఆశా వర్కర్లు బాలమణి పద్మ శివమ్మ నరసమ్మ రేణుక లక్ష్మీ తిప్పమ్మ సోనీ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



పింఛన్ డబ్బుల స్వాహా పై విచారణ

- రూ. 1,83,456 రికవరీ

నవ తెలంగాణ- ఊట్కూర్

మరణించిన పింఛన్ల లబ్దిదారుల డబ్బుల స్వాహా చేశారని ఆరోపణలు రావడంతో అధికారులు విచారణ చేపట్టారు. గ్రామస్తులు, అధికారులు తెలిపిన వివరాలు ప్రకారం ఈ విధంగా ఉన్నాయి. మండల పరిధిలోని చిన్న పొర్ల గ్రామంలో ఐదు మంది మరణించడంతో వారి పే ర్ల పైన నెల నెల వచ్చే పింఛన్ డబ్బులను పోస్ట్ మాన్ (బీపీఎం) స్వాహా చేసిన విషయాన్ని అధికారులకు దృష్టికి వెళ్లడంతో అధికారులు అయినా డీఎల్పిఓ సుధాకర్ రెడ్డి ఎంపీడీవో కాలప్ప ఎంపీ ఓ వేణుగోపాల్ రెడ్డి చిన్నపొర్ల గ్రామానికి వెళ్లి గ్రామస్తుల సమక్షంలో బహిరంగంగా విచారణ చేపట్టగా ఐదు మందికి సంబంధించిన రెండు లక్షల 41 920 రూపాయలను స్వాహా చేసినట్లు విచారణలో తేలడంతో వీటిగ్గానూ 1,83, 450లు రికవరీ చేయడం జరిగిందని తెలిసింది. మిగిలిన 58, వేల 450లను కట్టాలని పోస్ట్ మాన్‌కు అధికారులు ఆదేశించినట్లు సమాచారం. ఇంత మొత్తం డబ్బులు స్వాహా చేయటం మండలంలో చర్చనీయంగా మారింది. మరణించి సంవత్సరం అవుతున్న ఎలా పింఛన్ డబ్బులు వస్తున్నాయి.. చిన్నపొర్ల గ్రామానికి చెందిన గాజుల ఇసుఫ్ .రాంపూర్ ఖాసిం అలీ,ఆడం ఉస్మాన్ ,అబ్దుల్ రహిమాన్, కోట్ల నారాయణ మరణించి దాదాపు ఒక్కరివి 16. 24 నెలలు ఇద్దరివి. 30 నెలలు ఇద్దరివి ఇలా చనిపోయిన వారిలో పేరు మీదగా ప్రతినెల పింఛన్ డబ్బులు రావడంతో వచ్చిన డబ్బులను బీపీఎం వాడుకోవటం ఇంత జరిగిన సంబంధిత అధికారులు మరణించిన వారి పేర్లను పింఛన్ వచ్చే వాటి లిస్ట్ నుంచి వారి పేర్లను ఎందుకు తీయలేదు. ఈ విషయం అంతుచిక్కని ప్రశ్నగా మారిందని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు.

గట్టు పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన ఎస్పీ



గట్టు : మండల కేంద్రంలోని ఉన్న పోలీస్ స్టేషన్ ఆకస్మతిగా జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ సృజన గట్టు పోలీస్ స్టేషన్ ను సందర్శించిన పోలీస్ స్టేషన్లో ఉన్న రికార్డులను, పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి తగిన సూచనలు సలహాలు చేశారు. పోలీస్ స్టేషన్ సిబ్బందితో వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గద్వాల సర్కిల్ ఇన్స్పెక్టర్ జి చంద్రశేఖర్, గట్టు సబ్ ఇన్స్పెక్టర్ పవన్ కుమార్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు .

బీటీ రోడ్డు పనులు ప్రారంభం

ఊట్కూర్ : మండలంలోని చిన్న పొర్ల గ్రామా బీటీ రోడ్ గుంతల మయంగా మారి రాకపోకలకు ఇబ్బందికరంగా మారడంతో మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి గత మూడు రోజుల క్రితం బీటీ రోడ్డు పనుల నిమిత్తం భూమి పూజ చేశారు. గురువారం గ్రామ బీటీ రోడ్డు పనులు ప్రారంభం కావటం పట్ల మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. తమ గ్రామ రోడ్డు బాగు కోసం పనులు చేపించడం పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ.. గ్రామస్తులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

6న మహాధర్నాను విజయవంతం చేద్దాం

కొల్లాపూర్ : ఫిబ్రవరి 6న మిషన్ భగీరథ కార్మికుల సమస్యలపై చలో ఇందిరాపార్క్ మహా ధర్నాను జయప్రదం చేయాలని జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. గురువారం మిషన్ భగీరథ కార్మికుల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 6న చలో హైదరాబాద్ అసెంబ్లీ ముట్టడికి తరలిరావాలని కొల్లాపూర్ లో మిషన్ భగీరథ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో కరపత్రాలు విడుదల చేశారు. సీఐటీయూ రాష్ట్ర నాయకులు పర్వతాలు, జేఏసీ కో-కన్వీనర్ రామన్న మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కార్మికులకు కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం కరపత్రాలు విడుదల చేశారు. కార్యక్రమంలోసాయి ప్రసాద్ మహేష్ కరుణాకర్ శంకర్ స్వామి పవన్ నిరంజన్ శివ స్వామిరెడ్డి గట్టురాముడు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్లుంటేనే గ్రామాల అభివృద్ధి

గట్టు : రోడ్లుంటేనే గ్రామాల అభివృద్ధి అని ఎంపీపీ జె విజయ్ కుమార్ అన్నారు. మండల పరిధిలోని అంతంపల్లి గ్రామం నుంచి మిట్టదొడ్డి వరకు బీటి రోడ్డు మంజూరీ చేయించి,రోడ్డు పనులను ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతంపల్లి గ్రామానికి బీటీ రోడ్డు సౌకర్యం అనేక ఇబ్బందులు పడేవారన్నారు. స్వతంత్రం వచ్చినప్పటి నుంచి ప్రభుత్వాలు వచ్చి పోయినయి కానీ ఎవరు కూడా పట్టించుకోలేదు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన తర్వాత కొత్త జిల్లాలు ఏర్పడ్డావయన్నారు. దృష్టిలో ఉంచుకొని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కలెక్టర్ వారి సహకారంతో బీటీ రోడ్డు ను మంజూరు చేయించానని తెలిపారు. ఈ యొక్క మంజూరీకి సహకరించిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కి జిల్లా కలెక్టర్ మరియు ఇరిగేషన్ శాఖ ఇంజనీరింగ్ అధికారులకు. రెవెన్యూ అధికారులకు. పనులు పూర్తి చేసిన కాంట్రాక్టర్ కు ఎంపీపీ జె విజయ్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు. ఆయనతోపాటు మిట్టదొడ్డి సర్పంచ్ షడ్రిక్, ముచ్చోనిపల్లి సర్పంచ్ చిన్న గోవిందు, మాజీ ఎంపీటీసీ బడ్డప్ప రైతుబంధు సమితి అధ్యక్షులు పి వేమారెడ్డి బిఆర్ఎస్ నాయకులు సుభాన్, గురన్న, శివప్ప గుడిసి నరసింహులు సుదర్శన్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీని ఉరేసిన కేంద్ర బడ్జెట్

నారాయణపేట టౌన్ : తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలలో గురువారం కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ పత్రాలను దహనం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఉడుమలగిద్ద గోపాల్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆర్భాటంగా ప్రకటించిన కేంద్ర బడ్జెట్లో గ్రామీణ ఉపాధి హామీ ఆహార సబ్సిడీ రైతులకు ఇచ్చే ఇన్పుట్ సబ్సిడీలపై కోత విధించడం గ్రామీణ ప్రాంత పేదల నోట్లో మట్టి కొట్టిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ను నిరసిస్తూ గురువారం దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలల్లో భాగంగా నారాయణపేట మరియు దామరగిద్ద మండల కేంద్రంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. గ్రామీణ ఉపాధి హామీకి గత బడ్జెట్లో 89 వేల కోట్ల రూపాయలను కేటాయించిన మోడీ ప్రభుత్వం ఈ బడ్జెట్లో 60 వేల కోట్ల రూపాయలను మాత్రమే కేటాయించిందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు శివకుమార్, వెంకటేష్, రాములు, మన్యం ,మల్లేష్, గోవింద్ పాల్గొన్నారు.

విద్యారంగాన్ని తీవ్ర నిర్లక్ష్యం చేసిన కేంద్ర బడ్జెట్

నవతెలంగాణ - కొల్లాపూర్

బిఆర్ఎస్వి విద్యార్థి సంఘం జిల్లా నాయకుడు డి.శేఖర్ గురువారం పట్టణంలోని బాయ్స్ జూనియర్ కళాశాలలో విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్వి విద్యార్థి సంఘం జిల్లా నాయకుడు డి.శేఖర్ మాట్లాడుతూ పార్లమెంట్ లో ప్రవేశ పెట్టిన 2023 బడ్జెట్లో ఇటీవలి కాలంలో లేవనెత్తిన దాదాపు అన్ని విద్యారంగ అవసరాలను మరియు దేశ విద్యార్థుల ,సంస్థల డిమాండ్లను విస్మరించిందన్నారు.గిరిజన యూనివర్సిటీకి కేవలం 39 కోట్లు మాత్రమే కేటాయింపు చేశారు. మధ్యాహ్న భోజనం కోసం లేవు.కొత్త విద్యాసంస్థల ఏర్పాటు గురించి ప్రస్తావన లేదు. కేంద్రీయ విద్యాసంస్థల అభివృద్ధికి కూడా బడ్జెట్ నిధులు లేవు. తెలంగాణ విద్యారంగానికి తీవ్ర నిర్లక్ష్యం చేయడాన్ని నిరసిస్తూ ఆందోలన కార్యక్రమాలను చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి నాయకుడు యం.రవి నాయకులు చరణ్ సాయికుమార్ పుష్పవతి పూజ మహేష్ బయన్న ప్రతాప్ వేణుగోపాలు తదితరులు పాల్గొన్నారు